FOR ADS.......
ఆకాంక్ష
akankshanews.com
CONTACT :
8333818121

TGTEL/25/A1964
# తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

## విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :128 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ సోమవారం- 29 -డిసెంబర్ - 2025

## ఈ ఏడాది ప్రత్యేకంగా ముక్కోటి ఏకాదశి



ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వస్తారు.

ఈ ప్రత్యేక పర్వదినాన్ని పురస్కరించుకుని ద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఏలూరు జిల్లా, డిసెంబరు 28 ): ద్వారకా తిరుమలకు ఈనెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా తరలి రానున్నారు. మిగతా..2లో

## నరసాపురం లేస్ క్రాఫ్ట్ పై ప్రధాని మోదీ ప్రశంసలు...



2

- మన్ కీ బాత్‌లో నరసాపురం లేస్ కళను ప్రస్తావించిన ప్రధాని మోదీ
- ప్రధాని ప్రశంసలపై సోషల్ మీడియాలో ధన్యవాదాలు తెలిపిన సీఎం చంద్రబాబు
- ఈ కళను కాపాడుతున్న మహిళల నైపుణ్యాన్ని అభినందించిన సీఎం
- నరసాపురం లేస్‌కు జీఐ ట్యాగ్ లభించిందని గుర్తుచేసిన ప్రధాని
- ఈ కళ ద్వారా లక్ష మంది మహిళలు ఉపాధి పొందుతున్నారని వెల్లడి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నరసాపురం లేస్ క్రాఫ్ట్ (కుట్లు అల్లికల కళ)పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. ఆదివారం ప్రసారమైన తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన ఈ కళ యొక్క ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రధాని ప్రశంసలపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు.

## తెలంగాణకు మోడీ ఏమీ చేయలేదంటారా..



హైదరాబాద్: తెలంగాణకు గత పన్నెండు సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ ఏమీ చేయలేదని వ్యాఖ్యానించిన వారి మాటలను తిప్పికొట్టాలని తెలంగాణ బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఇటీవల గెలిచిన సర్పంచ్‌లతో నిర్వహించిన సమావేశానికి సంబంధించిన వీడియోను బీజేపీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆదివారం పోస్ట్ చేసింది. ఆ వీడియోలో హరీశ్‌రావు మాట్లాడుతూ, 'నేను మా సర్పంచ్‌లను కోరేది ఒక్కటే.. మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. 15వ ఆర్థిక సంఘం నిధుల్లో 85 శాతం ఢిల్లీ నుంచి నేరుగా మీ ఖాతాల్లో జమ అవుతాయి. ఈ డబ్బులను సీఎం రేవంత్ రెడ్డి గానీ, మంత్రులు గానీ ఆపలేరు. ఢిల్లీ నుంచి గల్లీకి డైరెక్ట్‌గా సర్పంచ్‌ల ఖాతాల్లోకి డబ్బులు వస్తాయి' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను ఆధారంగా చేసుకుని తెలంగాణ బీజేపీ ట్వీట్ చేస్తూ.. మిగతా..2లో

## మేం వస్తే ఆ భూములు వెనక్కి
# తీసుకుంటాం

- తెలంగాణలో రూ.5 లక్షల కోట్ల విలువైన భూ కుంభకోణం జరుగుతోందని కేటీఆర్ ఆరోపణ
- 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను ప్రైవేటుకు కట్టబెడుతున్నారని విమర్శ
- ఉద్యోగాల కోసం కేటాయించిన భూములను అమ్మే హక్కు ప్రభుత్వానికి లేదన్న కేటీఆర్
- తాము అధికారంలోకి వస్తే ఆ భూములను వెనక్కి తీసుకుంటామని హెచ్చరిక



మిగతాది 2లో

హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల విలువైన 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను అమ్మేస్తోందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మరోసారి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఈ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం భారీ కుంభకోణానికి పాల్పడుతోందని ఆయన విమర్శించారు. కర్ణాటకలోని అత్తిబెలెలో ఇన్ఫోసిస్‌కు చెందిన విలువైన భూమిని పురవంకర సంస్థకు రూ.250 కోట్లకు అమ్మడంపై కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం చేసిన ఓ ట్వీట్‌పై కేటీఆర్ స్పందించారు. రాయితీపై పొందిన భూమిని నిర్దిష్ట ప్రయోజనానికి వాడనప్పుడు,

## అసెంబ్లీ సమావేశాల కోసం హైదరాబాద్ చేరుకున్న కేసీఆర్...



2లో..

- రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్న కేసీఆర్
- హైదరాబాద్‌లోని తన నివాసానికి చేరుకున్న బీఆర్ఎస్ అధినేత
- పాలమూరు-రంగారెడ్డి పథకంపై పోరాటానికి సిద్ధం కావాలని నేతలకు పిలుపు
- ప్రభుత్వ ఎజెండాను బట్టి వ్యూహం

## ఆపరేషన్ సిందూర్ తో తీవ్రంగా భయపడిన పాక్...



2

- 'ఆపరేషన్ సింధూర్' వేళ బంకర్‌లోకి వెళ్లమన్నారని అంగీకరించిన పాక్ అధ్యక్షుడు జర్దారీ
- పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన సైనిక చర్య
- ఆపరేషన్ సమయంలో పాక్ అగ్రనాయకత్వంలో తీవ్ర భయాందోళన

## దేశ భద్రత విషయంలో రాజీ పడేది లేదు
# 'యువశక్తే మన బలం'
### మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

- 'ఆపరేషన్ సిందూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణం
- మహా కుంభమేళాను చూసి ఆశ్చర్యపోయిన ప్రపంచం
- మన్ కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ



ఢిల్లి : ఈ ఏడాది భారత్ ఎన్నో ఘన విజయాలు సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలిచిందని, నేటి భారత్ తన భద్రత విషయంలో రాజీ పడబోదని ప్రపంచానికి స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ప్రసారమైన 'మన్ కీ బాత్' 129వ కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి మిగతా..2లో

## ఆలయం వద్ద భారీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్న పవన్ కల్యాణ్



- ★ దీక్షా విరమణ మండపం, భారీ సత్రాల నిర్మాణాలకు భూమిపూజ చేయనున్న పవన్
- ★ టీటీడీ నిధులు రూ.35.19 కోట్లతో అభివృద్ధి పనులు

హైదరాబాద్: తెలంగాణలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరలో సందర్శించనున్నారు. 2026 జనవరి 3వ తేదీ శనివారం ఆయన కొండగట్టును సందర్శించనుండటంతో ఈ పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మికంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ పర్యటన సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంబంధించి కీలక కార్యక్రమాల్లో పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు ఆధ్వర్యంలో కొండగట్టు అంజన్న భక్తుల సౌకర్యార్థం చేపట్టనున్న భారీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. మిగతా..2లో

## 54 మంది మృతి కేసులో కీలక పరిణామం



2

- సంగారెడ్డి ఫ్యాక్టరీ ప్రమాదం కేసులో సిగాచి ఎండీ అరెస్ట్
- అమిత్ రాజ్ సిన్హాకు జ్యుడీషియల్ కస్టడీ విధించిన కోర్టు
- దర్యాప్తు జాప్యంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో అరెస్ట్

హైదరాబాద్: తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో 54 మంది కార్మికుల ప్రాణాలు బలిగొన్న భారీ అగ్నిప్రమాదం జరిగిన ఆరు నెలల తర్వాత, సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అమిత్ రాజ్ సిన్హాను పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఏపీకి ఏడాదిలోనే రూ.9500 కోట్ల రైల్వే ప్రాజెక్టులు



2

- ఏపీలో 8 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయన్న కేంద్ర సహాయ మంత్రి సోమన్న
- హిందూపురంలో వందేభారత్‌కు స్టాపింగ్‌ను ప్రారంభించిన మంత్రి
- రాష్ట్రవ్యాప్తంగా 1,560 కిలోమీటర్ల కొత్త రైల్వే మార్గాల నిర్మాణం కొనసాగుతోందని వెల్లడి

## గాదె ఇన్నయ్య మా ఇల్లును
# సందర్శించిన మంత్రి సీతక్క



హైదరాబాద్ : ఇటీవల మావోయిస్టు భావజాలాన్ని రెచ్చగొడుతున్నారనే ఆరోపణలతో జాతీయ దర్యాప్తు సంస్థ మాజీ నక్సలైట్, తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నయ్యను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇన్నయ్య నడుపుతున్న స్టేషన్ ఘనపూర్ లోని 'మా ఇల్లు' అనాథాశ్రమాన్ని నేడు పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క సందర్శించారు. అక్కడి పిల్లలతో మాట్లాడే ప్రయత్నం చేయగా వారంతా మా డాడీని తీసుకురండి మేడం అంటూ భోరున ఏడ్చారు. దీంతో కొద్దిసేపు సీతక్క కిడా భావోద్వేగానికి గురయ్యారు. త్వరలోనే తప్పకుండా వస్తారని వారికి ధైర్యం చెప్పారు. వారందరి చదువుకు, వసతికి తాను అన్ని ఏర్పాట్లు చేస్తానని సీతక్క హామీ ఇచ్చారు. అనంతరం సాగరం అనే గ్రామంలో మంచానికే పరిమితమైన ఇన్నయ్య తల్లిదండ్రులను కలిసి ఓదార్చారు.

## డ్రోన్ వినియోగంపై ఏపీలో తొలిసారి పీఎం లంకలో శిక్షణ

- పశ్చిమగోదావరి జిల్లా పెదమైనవానిలంకలో పర్యటించిన నిర్మలా సీతారామన్
- పీఎం లంకను నేను దత్తత తీసుకోవడం కాదు, ప్రజలే నన్ను దత్తత తీసుకున్నారని వెల్లడి



2లో..

అమరావతి : విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గమని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మన దేశానికి గుర్తింపు, కీర్తి ప్రతిష్ఠలు తెచ్చే విద్య, క్రీడలపై యువత ప్రత్యేక దృష్టి పెట్టాలని

మొదటి పేజి తరువాయి

## అయోధ్య బాలరాముడ్ని దర్శించుకున్న సీఎం చంద్రబాబు....

చంద్రబాబు పేర్కొన్నారు. ఈ పర్యటనపై చంద్రబాబు స్పందిస్తూ, "ఈరోజు అయోధ్యలోని దివ్యమైన, అద్భుతమైన శ్రీరామ జన్మభూమి మందిరంలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేసుకునే భాగ్యం కలిగింది. మరోసారి ఇక్కడికి రావడం ఎంతో శాంతియుతంగా, ఆధ్యాత్మికంగా అనిపించింది. శ్రీరాముడి విలువలు, ఆదర్శాలు మనందరికీ శాశ్వతమైన పాఠాలు. అవి మనకు ఎల్లప్పుడూ మార్గనిర్దేశం చేస్తూ, స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. అంతకుముందు, బాలరాముడి దర్శనార్థం అయోధ్య చేరుకున్న చంద్రబాబుకు దేవాలయ అధికారులు, ఉత్తరప్రదేశ్ ఎన్డీఏ నాయకులు ఘన స్వాగతం పలికారు.

## మేం వస్తే ఆ భూములు వెనక్కి తీసుకుంటాం

దానిని వాణిజ్య ధరకు అమ్ముకునే హక్కు ఇన్ఫోసిస్‌కు లేదని, దాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేయాలని కార్తీ చిదంబరం పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కేటీఆర్ తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. "తెలంగాణలోనూ అదే డిమాండ్ చేస్తున్నాం. ఉద్యోగాల కల్పన వంటి ప్రత్యేక ప్రయోజనాల కోసం రాయితీలపై ఇచ్చిన భూములను అమ్మి, బంధువులకు లబ్ధి చేకూర్చే హక్కు ప్రభుత్వానికి లేదు. ఆ భూములను ప్రభుత్వానికి అప్పగించి ప్రజల అవసరాలకు వాడాలి. పాఠశాలలు, ఆసుపత్రులు, పేదలకు ఇళ్లు, పార్కులు, బస్ స్టాండ్లు, పార్కింగ్ కోసం ఆ స్థలాలు అవసరం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుంభకోణానికి తెరలేపిందని కేటీఆర్ ఆరోపించారు. మార్కెట్‌లో గజం లక్ష రూపాయలు పలికే భూమిని కేవలం రూ.4,000కే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న ఈ 'సేల్ ఆఫర్' చూసి మోసపోవద్దని రియల్ ఎస్టేట్ దెవలపర్లను హెచ్చరించిన కేటీఆర్, బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే ఆ భూములను వెనక్కి తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## ఆలయం వద్ద భారీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్న పవన్ కల్యాణ్

ప్రధానంగా హనుమాన్ దీక్షలు చేపట్టే వేలాది మంది భక్తులకు ఉపయోగపడే విధంగా దీక్షా విరమణ మండపం, ఆధునిక వసతులతో కూడిన సత్రం నిర్మాణానికి పవన్ కల్యాణ్ భూమిపూజ చేయనున్నారు. ఈ అభివృద్ధి పనులను టీటీడీ బోర్డు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. సుమారు రూ.35.19 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులు అమలు చేయనున్నారు. ఇందులో భాగంగా ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షా విరమణ చేసేలా విశాలమైన మండపాన్ని నిర్మించనున్నారు. అలాగే, దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం 96 గదులతో కూడిన భారీ సత్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ నిర్మాణాలు కొండగట్టు ఆలయ చరిత్రలో భక్తుల సౌకర్యాల పరంగా కీలక మైలురాయిగా నిలవనున్నాయి. పవన్ కల్యాణ్ తన రాజకీయ ప్రస్థానంలో కీలక నిర్ణయాల ముందు కొండగట్టు అంజన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. గతంలో కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సమయంలో పవన్ కల్యాణ్ కు భక్తులు సమస్యలు విన్నవించారు. ఆ నేపథ్యంలో టీటీడీ నిధుల ద్వారా ఇక్కడ సౌకర్యాల ఏర్పాటునకు హామీ ఇచ్చారు. టీటీడీ ద్వారా పవన్ నిధులు మంజూరు చేయించారు. ఇప్పుడు ఏపీ ఉపముఖ్యమంత్రి హోదాలో, టీటీడీ భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమానికి ఆయన హాజరవడం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. పవన్ కల్యాణ్ పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు, జనసేన కార్యకర్తలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో జగిత్యాల జిల్లా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లకు సిద్ధమవుతున్నారు.

## 54 మంది మృతి కేసులో కీలక పరిణామం

అనంతరం ఆయన్ను మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, న్యాయస్థానం జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. ఈ అరెస్ట్ విషయాన్ని సిగాచి కంపెనీ బీఎస్ఈ, ఎన్ఎస్ఈలకు అధికారికంగా తెలియజేసింది. అగ్నిప్రమాద ఘటనపై జరుగుతున్న విచారణలో భాగంగా శనివారం అమిత్ రాజ్ సిన్హాను రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొంది. కంపెనీ కార్యకలాపాలు యథాతథంగా కొనసాగుతాయని, డిప్యూటీ గ్రూప్ సీఈఓ లిజా స్టీఫెన్ చాకో తాత్కాలికంగా బాధ్యతలు చూస్తారని వెల్లడించింది. ఈ ఏడాది జూన్ 30న పశమైలారంలోని సిగాచి పరిశ్రమలో భారీ పేలుడు సంభవించి, పెద్ద ఎత్తున మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 54 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో 33 మంది గాయపడ్డారు. ఈ ప్లాంట్‌లో టాబ్లెట్లు, క్యాప్సూల్స్‌లో ఉపయోగించే మైక్రోక్రిస్టలైన్ సెల్యులోజ్ పౌడర్‌ను తయారు చేస్తారు. ఈ ఘటనపై బీడీఎల్-భానూర్ పోలీసులు కంపెనీ యాజమాన్యంపై బీఎన్ఎస్ సెక్షన్ 105 కింద కేసు నమోదు చేశారు. అయితే, ఇన్ని రోజులుగా అరెస్టులు జరగకపోవడంపై విమర్శలు వచ్చాయి. ఈ కేసులో దర్యాప్తు జాప్యంపై గత నెలలో తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓ ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) విచారణ సందర్భంగా, విచారణాధికారిని కోర్టుకు పిలిపించి కేసుకు సంబంధించిన అన్ని పత్రాలను సమర్పించాలని ఆదేశించింది. హైకోర్టు జోక్యం చేసుకున్న కొద్ది రోజులకే ఈ అరెస్ట్ జరగడం గమనార్హం. మృతుల కుటుంబాలకు రూ. 1 కోటి చొప్పున పరిహారం చెల్లించడానికి సిగాచి యాజమాన్యం అంగీకరించినట్లు రాష్ట్ర ప్రభుత్వం గతంలో హైకోర్టుకు తెలిపింది.

## ఆపరేషన్ సిందూర్ తో తీవ్రంగా భయపడిన పాక్...

ఢిల్లీ : భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పాకిస్థాన్ ఉన్నత నాయకత్వాన్ని ఎంతగా భయపెట్టిందో స్వయంగా ఆ దేశ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ మాటల్లోనే వెల్లడైంది. ఆపరేషన్ సమయంలో తనను బంకర్‌లోకి వెళ్లి దాక్కోవాలని సైన్యం సూచించిందని ఆయన అంగీకరించారు. ఈ వ్యాఖ్యలతో భారత దాడుల తీవ్రత ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది. ఇటీవల ఓ బహిరంగ సభలో జర్దారీ మాట్లాడుతూ, "నా మిలటరీ సెక్రటరీ నా వద్దకు వచ్చి, 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ దాడులు చేస్తోంది, యుద్ధం ప్రారంభమైంది, మనం బంకర్‌లోకి వెళదాం' అని సూచించాడు" అని తెలిపారు. అయితే, తాను ఆ సూచనను తిరస్కరించానని, "నాయకులు యుద్ధభూమిలోనే ప్రాణాలు విడుస్తారు కానీ, బంకర్లలో కూర్చుని చనిపోరు" అని ధీమాగా చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా మే 7న భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలు, సైనిక స్థావరాలపై బ్రహ్మోస్ వంటి అత్యాధునిక క్షిపణులతో విరుచుకుపడింది. కనీవినీ ఎరుగని రీతిలో భీకరదాడులు చేసింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. భారత్ దాడుల తీవ్రతకు పాక్ అధ్యక్ష భవనం సైతం వణికిపోయిందనడానికి జర్దారీ వ్యాఖ్యలే నిదర్శనం. ఉగ్రవాదంపై భారత్ తీసుకుంటున్న కఠిన వైఖరి పాకిస్థాన్‌ను ఏ స్థాయిలో కలవరానికి గురిచేసిందో ఈ ఘటన స్పష్టం చేస్తోంది.

## అసెంబ్లీ సమావేశాల కోసం హైదరాబాద్ చేరుకున్న కేసీఆర్...

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) హాజరుకానున్నారు. రేపటి (డిసెంబరు 29) నుంచి జరగనున్న ఈ సమావేశాలకు తాను హాజరవుతున్నట్లు పార్టీ నేతలతో కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఆదివారం సాయంత్రం ఎర్రవల్లిలోని తన ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని నంది నగర్ నివాసానికి చేరుకున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఏ ఎజెండాతో ముందుకు వస్తుందో గమనించి, దానికి అనుగుణంగా దీటుగా స్పందించాలని సూచించారు. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై అసెంబ్లీ లోపల, బయట బలమైన పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా, అసెంబ్లీ సమావేశాల కోసం కేసీఆర్ హైదరాబాద్‌కు రావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ మీడియా సమావేశంలో తీవ్ర విమర్శలు చేయగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతేస్థాయిలో బదులిచ్చారు. ఈ మాటల యుద్ధం తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ సమావేశాలు కావడంతో ఇవి అత్యంత ఆసక్తికరంగా మారాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడీ చర్చలు, ఆరోపణలతో సభ దద్దరిల్లనుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## తెలంగాణకు మోడీ ఏమీ చేయలేదంటారా..

'పన్నెండు ఏండ్ల నుంచి ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణకు చేసింది ఏమి లేదు అని అన్న వారి పన్లు రాలగొట్టండి, అధికారం పోయినంక, అంధకారం నుంచి బయటికి వచ్చి తన్నీరు హరీశ్‌రావు అనిన ఈ మాట ఇన్నేండ్ల నుంచి తప్పు అన్న వాడిని, ఇక ముందు అనేవాడిని పట్టుకుని తన్నుర్రి, గ్రామీణాభివృద్ధికి గరిష్ట శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే కల్పించింది అని పదే పదే బీజేపీ నాయకులు చెప్పినా.. బీజేపీపై తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్య పెట్టిన కాంగ్రెస్- బీఆర్ఎస్ నాయకులకు ఆ ప్రజలే బుద్ధి చెప్తారు.' అని ట్వీట్‌లో పేర్కొంది

## నరసాపురం లేస్ క్రాఫ్ట్ పై ప్రధాని మోదీ ప్రశంసలు...

"నరసాపురం లేస్ కళను ప్రశంసించినందుకు ప్రధాని మోదీ గారికి ధన్యవాదాలు. తరతరాలుగా కుటుంబాలు, సంఘాలు కాపాడుకుంటున్న అనేక సంప్రదాయ కళలకు ఆంధ్రప్రదేశ్ నిలయం. నరసాపురంలో పుట్టిన క్రోచెట్ లేస్ తయారీ అటువంటి అద్భుతమైన కళారూపం" అని పేర్కొన్నారు. ఈ కళను కాపాడటమే కాకుండా, ప్రపంచానికి పరిచయం చేస్తున్న మహిళల నైపుణ్యాన్ని, అంకితభావాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కళకు, కళాకారులకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. అంతకుముందు తన ప్రసంగంలో ప్రధాని మోదీ, సంప్రదాయ కళలు సమాజానికి సాధికారత కల్పించడంతో పాటు ఆర్థిక ప్రగతికి ముఖ్యమైన సాధనంగా నిలుస్తాయని అన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం లేస్ కళ ఇప్పుడు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతోంది. తరతరాలుగా ఈ కళ మహిళల చేతుల్లోనే భద్రంగా ఉంది" అని కొనియాడారు. ఈ కళను ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నాబార్డ్ కలిసి పనిచేస్తున్నాయని, కళాకారులకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నాయని ప్రధాని వివరించారు.


# డ్రోన్ వినియోగంపై ఏపీలో తొలిసారి పీఎం లంకలో శిక్షణ

మొదటి పేజి తరువాయి

సూచించారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం పెదమైనవానిలంకలో నిర్మలా సీతారామన్ పర్యటించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో యూనియన్ బ్యాంక్ సహకారంతో ఏర్పాటు చేసిన రూ.18 లక్షల విలువైన కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్ తదితర మౌలిక సదుపాయాలను ఆమె ప్రారంభించారు. పెదమైనవానిలంకలో కేంద్రమంత్రి పర్యటన: దత్తత గ్రామమైన పెదమైనవానిలంకలో నిర్మించిన సైక్లోన్ భవనం అనేక విధాలుగా ఉపయోగపడటం సంతోషాన్నిస్తోందని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. పెదమైనవానిలంకలో పర్యటించిన ఆమె, తాను గ్రామాన్ని దత్తత తీసుకోవడం కాదు, గ్రామమే తనను దత్తత తీసుకుందని ఉద్వేగానికి లోనయ్యారు.

### డ్రోన్ వినియోగంపై ఏపీలో తొలిసారి పీఎం లంకలో శిక్షణ : కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు: గ్రామ మహిళల మద్దతులో సైక్లోన్ భవనం డిజిటల్ భవనంగా మారిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కేంద్రంలో శిక్షణ పొందిన అనేక మంది దేశ, విదేశాల్లో మంచి స్థానంలో ఉన్నారని గుర్తుచేశారు. శిక్షణపై సర్వేలో పెదవానిలంక దేశంలోనే రెండో స్థానంలో నిలిచిందని




సంతోషం వ్యక్తం చేశారు. డ్రోన్ల వినియోగంపై ఏపీలో తొలిసారి పీఎం (పెదమైనవానిలంక)లో శిక్షణ ఇస్తున్నారని నిర్మల అన్నారు. తద్వారా స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. " పీఎం లంకను నేను దత్తత తీసుకోవడం కాదు ప్రజలే నన్ను దత్తత తీసుకున్నారు. గ్రామాల దత్తత ప్రధాని మోదీ ఆలోచన. పీఎంలంకలోని సైక్లోన్ భవనం అన్ని విధాలుగా ఉపయుక్తం. పెదమైనవానిలంకలో నిర్మించిన సైక్లోన్ భవనం అనేక విధాలుగా ఉపయోగపడటం సంతోషాన్నిస్తోంది. మహిళల మద్దతుతో సైక్లోన్ భవనం డిజిటల్ భవనంగా మారింది. ఈ భవనంలోనే విశ్వకర్మ కార్యక్రమం ద్వారా ఎంతో మందికి ఉపాధి. శిక్షణ పొందిన యువత దేశ, విదేశాల్లో మంచి స్థానంలో ఉన్నారు. శిక్షణపై సర్వేలో రెండో స్థానంలో పీఎం లంక నిలిచింది. జాలర్ల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషి. ఈ ప్రాంత అభివృద్ధికి మరిన్ని ఆలోచనలు చేయాలి. డ్రోన్ వినియోగంపై ఏపీలో తొలిసారి పీఎం లంకలో శిక్షణ. జిల్లాలో 146 మంది జాలర్లకు ఏడాదిలో పీఎంఏవై కింద ఇళ్లు ఇవ్వాలి." - నిర్మలా సీతారామన్, కేంద్రమంత్రి ఏడాదిలోగా గృహాలిచ్చేలా చర్యలు: ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న గ్రామస్థులకు వచ్చే ఏడాదిలోగా గృహాలు పూర్తిచేసి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఈ సందర్భంగా మంత్రి నిర్మలా సీతారామన్ కోరారు. అలాగే మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అంతకుముందు పెదవానిలంకలో నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమంలో నిర్మల పాల్గొన్నారు. యువతకు దిశానిర్దేశం: అనంతరం గ్రామంలోని డిజిటల్ భవన్‌ను సందర్శించారు. డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ నైపుణ్య కేంద్రాలను ప్రారంభించారు. శిక్షణ కేంద్రాలకు సంబంధించిన వివరాలను అధికారులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, తీరప్రాంత యువత ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలు అందించాలని కోరారు. తీర ప్రాంతానికి ఏం కావాలన్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామనీ, విద్యార్థులు బాగా చదవాలని సూచించారు.

# దేశ భద్రత విషయంలో రాజీ పడేది లేదు- యువశక్తే మన బలం'

మొదటి పేజి తరువాయి

ప్రధాని మోదీ ఉద్వేగభరితంగా మాట్లాడారు. దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల పట్ల కూడా గొప్ప ఉత్సాహాన్ని చూపించారని చెప్పారు. అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారని కొనియాడారు. యువశక్తే భారత ప్రధాన బలమని స్టార్టప్, అగ్రికల్చర్, ఫిట్‌నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు బాగున్నాయని ప్రధాని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని మోదీ సూచించారు. క్రీడల్లో భారత్ ఈ ఏడాది మంచి విజయాలు సాధించినట్టు తెలిపారు. నూతన సంకల్పం, లక్ష్యాలతో 2026లోకి వెళ్తున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు.

ఆపరేషన్ సిందూర్, దేశభక్తికి ప్రతీక

దేశ భద్రత గురించి ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి దీటుగా మే 7న పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో కచ్చితమైన దాడులు చేసింది. మే 10న పాకిస్థాన్‌తో సైనిక ఘర్షణ ముగిసింది. ఆ సమయంలో దేశంలోని నలుమూలల నుంచి 'మా భారతి' పట్ల ప్రేమ, భక్తి వెల్లువెత్తింది. ప్రజలు తమదైన రీతిలో సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. భారత్ తన భద్రత విషయంలో రాజీపడదని ప్రపంచానికి చాటిచెప్పాం" అని మోదీ వివరించారు.

ప్రపంచాన్ని అబ్బురపరిచిన కుంభమేళా

దేశ సంస్కృతి, సంప్రదాయాల గురించి ప్రధాని ప్రస్తావించారు. "ఈ ఏడాది ప్రారంభంలో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా ఒక అద్భుతం. అక్కడికి తరలివచ్చిన కోట్లాదిమంది భక్తులను చూసి ప్రపంచం ఆశ్చర్యపోయింది. మన విశ్వాసం, సంస్కృతి, వారసత్వానికి ఇది నిదర్శనం. అలాగే సంవత్సరం చివరలో అయోధ్య రామాలయంలో జరిగిన 'ధ్వజారోహణ' కార్యక్రమం ప్రతి భారతీయుడిలో గర్వాన్ని నింపింది. 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలు చూపించిన ఉత్సాహం అద్భుతం" అని ఆయన కొనియాడారు.

క్రీడల్లో స్వర్ణయుగం, అమ్మాయిల జోరు

2025లో క్రీడల్లో భారత్ సాధించిన విజయాలను మోదీ గుర్తుచేశారు. "మన పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. మహిళా క్రికెట్ జట్టు తొలిసారిగా ప్రపంచ కప్‌ను గెలిచి చరిత్ర సృష్టించింది. మన అమ్మాయిలు మహిళల బ్లైండ్ టీ20 వరల్డ్ కప్‌లోనూ విజయం సాధించారు. ఆసియా కప్ టి20లో మన జెండా రెపరెపలాడింది. పారా అథ్లెట్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పతకాల పంట పండించారు" అని చెప్పారు.

అంతరిక్షంలోనూ మన ముద్ర

విజ్ఞాన శాస్త్రం, టెక్నాలజీలో భారత్ దూసుకుపోతోందని ప్రధాని అన్నారు. "అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న మొదటి భారతీయుడిగా ఆయన నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను మన యువత అందిపుచ్చుకుంటోంది" అని ప్రధాని మెచ్చుకున్నారు.

స్వదేశీ నినాదం, యువశక్తి

దేశ ప్రజలు 'స్వదేశీ' ఉత్పత్తుల పట్ల గొప్ప ఉత్సాహాన్ని చూపించారని మోదీ చెప్పారు. "భారతీయుల చెమట, మన మట్టి వాసన ఉన్న వస్తువులనే ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. యువశక్తే భారత ప్రధాన బలం స్టార్టప్, అగ్రికల్చర్, ఫిట్‌నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు చాలా బాగున్నాయి. ప్రపంచం భారత్ వైపు ఎంతో ఆశతో చూస్తోందంటే దానికి కారణం మన యువతే" అని మోదీ స్పష్టం చేశారు.

### పర్యావరణం - భవిష్యత్తు

పర్యావరణ పరిరక్షణలోనూ మనం ముందున్నామని ప్రధాని తెలిపారు. "దేశంలో చీతాల సంఖ్య 2025 నాటికి 30కి పైగా పెరగడం సంతోషకరమైన విషయం. ఈ ఏడాది కొన్ని చోట్ల ప్రకృతి వైపరీత్యాలను కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది. అయినా మనం ధైర్యంగా నిలబడ్డాం. 2025 మనకు మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఇప్పుడు నూతన సంకల్పం, కొత్త లక్ష్యాలతో 2026లోకి అడుగుపెడుతున్నాం" అని ప్రధాని మోదీ అన్నారు.

### ఈ ఏడాది ప్రత్యేకంగా ముక్కోటి ఏకాదశి

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సామాన్య భక్తులతో పాటు వీఐపీలు కూడా వచ్చే అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసులు కూడా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది స్వామివారి గిరిప్రదక్షణ, నిజరూప దర్శనంతో పాటు ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

### గిరి ప్రదక్షణ..

స్వామివారి గిరి ప్రదక్షణ ఈనెల 29వ తేదీన మధ్యాహ్నం 2



గంటలకు ప్రారంభం కానుంది. ఆలయ మొదటి మెట్టు వద్ద నుంచి ఈ ప్రదక్షణ మొదలుకానుంది. గిరి ప్రదక్షణ ఆలయం నుంచి సుమారు 5 కిలోమీటర్ల దూరం వరకు కొనసాగుతుంది. గిరి ప్రదక్షణ నేపథ్యంలో భక్తులు స్వామి వారి ఆలయం చుట్టూ పాదయాత్ర చేస్తారు.

నిజరూప దర్శనం

ఆలయంలో స్వామి వారి నిజరూప దర్శనం ఈనెల 29వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఉండనుంది. ఈ క్రమంలో భక్తులు స్వామి వారి పూజా అర్చనలో పాల్గొని నిజరూపాన్ని ప్రత్యక్షంగా దర్శించుకునే అవకాశాన్ని ఆలయ అధికారులు కల్పిస్తారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

### ముక్కోటి ఏకాదశి..

ఈనెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం ప్రారంభం అవుతుంది. భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారి దర్శనాన్ని చేసుకుంటారు.

ప్రత్యేక క్యూ లైన్లు..

ఉత్తర ద్వార దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. వీటిలో రూ. 100, 200, 500ల టికెట్లపై ప్రత్యేక దర్శనపు క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ అధికారులు ప్రకటించారు. భక్తులు ఈ టికెట్లను కొనుగోలు చేసి, త్వరగా దర్శనం తీసుకోవడానికి వీలైన మార్గాలను ఉపయోగించుకోవచ్చని సూచించారు.

### భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు విస్తృతమైన ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ పరిసరాల్లో పార్కింగ్, భక్తుల అవసరాలకు అనుగుణంగా ఇతర సేవలు అందిస్తామని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

# ఏపీకి ఏడాదిలోనే రూ.9500 కోట్ల రైల్వే ప్రాజెక్టులు

మొదటి పేజి తరువాయి

అమరావతి : కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌లో రూ.9,470 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు అనుమతినిచ్చినట్లు కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్న వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎనిమిది వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయని, దేశంలోనే తొలిసారిగా హిందూపురంలో తాలూకా స్థాయిలో వందేభారత్‌కు స్టాపింగ్ కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇది హిందూపురం ప్రజలకు ప్రధానమంత్రి మోదీ ఇచ్చిన ప్రత్యేక బహుమతి అని ఆయన అన్నారు. శనివారం ఆయన శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం, సోమందేపల్లిలో పర్యటించారు. సోమందేపల్లి మండలం చాకర్లపల్లి వద్ద రూ.4 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన రైల్వే స్టేషన్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.



సవితతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం హిందూపురం చేరుకున్న మంత్రి, ఎంపీ బీకే పార్థసారథితో కలిసి యశ్వంత్‌పుర్ - హైదరాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు హిందూపురంలో స్టాపింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సోమన్న మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 1,560 కిలోమీటర్ల కొత్త రైల్వే మార్గాల నిర్మాణం కొనసాగుతోందని తెలిపారు. అలాగే 717 ఆర్‌ఓబీలు, ఆర్‌యూబీల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. అమృత్ భారత్ స్టేషన్ అభివృద్ధి పథకం కింద రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వీటిలో తిరుపతి, నెల్లూరు, విశాఖపట్నం, హిందూపురం, ప్రశాంతి నిలయం స్టేషన్లు కూడా ఉన్నాయని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి వేగంగా ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రానికి భారీగా రైల్వే నిధులు కేటాయించడంతో మౌలిక సదుపాయాల విస్తరణకు ఊపొస్తుందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి రైల్వేశాఖ నుంచి మరిన్ని నిధులు కేటాయించామని మంత్రి సోమన్న తెలిపారు.

# కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు- భారతదేశ ఆత్మకు గొంతుక: రాహుల్ గాంధీ

140వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంటున్న కాంగ్రెస్- ఈ క్రమంలో పార్టీని ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ పోస్టు- కాంగ్రెస్ కేవలం రాజకీయ పార్టీ కాదని, దేశ ఆత్మ తాలుక గొంతుకని వెల్లడి

ఢిల్లీ : కాంగ్రెస్ కేవలం ఓ రాజకీయ పార్టీ కాదని, దేశ ఆత్మ తాలుక గొంతుకని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ద్వేషం, అన్యాయం, నియంతృత్వానికి వ్యతిరేకంగా సత్యం, ధైర్యం, రాజ్యాంగ రక్షణ కోసం తాము మరింత బలంగా పోరాడాలని నిశ్చయించుకున్నామని అన్నారు. దిల్లీలోని ఇందిరాభవన్?లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. "ఈ రోజు భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతి కాంగ్రెస్ సభ్యునికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రతి బలహీనుడు, ప్రతి అణగారిన వ్యక్తి, ప్రతి శ్రమజీవికి కాంగ్రెస్ అండగా నిలుస్తుంది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన, రాజ్యాంగానికి పునాది వేసిన, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వపు విలువలను బలోపేతం చేసిన చారిత్రాత్మక వారసత్వానికి, గొప్ప త్యాగాలకు మేము నివాళులర్పిస్తున్నాం" అని రాహుల్ ఎక్స్?లో ఓ పోస్ట్ పెట్టారు.

### దిగ్విజయ్ వ్యాఖ్యలకు శశిథరూర్ మద్దతు

మరోవైపు బీజేపీ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్?లకు ఉన్న సంస్థాగత బలాన్ని కొనియాడుతూ, కాంగ్రెస్ శక్తిమంతం కావాల్సి ఉందంటూ ఆ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. అంతలోనే దిగ్విజయ్ వ్యాఖ్యలకు ఆ పార్టీకి చెందిన మరో సీనియర్ నేత శశిథరూర్ మద్దతు తెలిపారు. దిల్లీలోని ఇందిరా భవన్?లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో శశిథరూర్, దిగ్విజయ్ సింగ్ పక్క పక్కనే కూర్చొన్నారు. ఈ క్రమంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు ఈ విధంగా శశిథరూర్ సమాధానమిచ్చారు.

### కాంగ్రెస్ బలోపేతం కావాలి : శశిథరూర్

"మా సంస్థ (కాంగ్రెస్) బలోపేతం చేయాలి. ఇందులో ఎలాంటి సందేహం లేదు. నేను, దిగ్విజయ్ ఒకరితో ఒకరం మాట్లాడుకుంటాం. మేము స్నేహితులం. ఇది కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవం. మన విశేషమైన చరిత్రను, దేశానికి పార్టీ చేసిన సేవలను మనం గుర్తుచేసుకునే రోజు" అని శశిథరూర్ వ్యాఖ్యానించారు. "బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించి 140 సంవత్సరాలు పూర్తైంది. 1885 ఐఎన్?సీ మొదటి సమావేశం నుంచి ఈ పార్టీ దేశ ప్రజాస్వామ్య ప్రయాణంలో, రాజకీయ పరిణామంలో ఒక మూలస్తంభంగా నిలిచింది. ఈ సందర్భంగా ఈ రోజు ఇందిరాభవన్?లో స్నేహపూర్వక వాతావరణంలో వేడుకలు జరిగాయి" అని ఎక్స్?లో శశిథరూర్ పోస్ట్ చేశారు.

### అసలేంటి వివాదం?

శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి చెందిన పాత ఫొటోను దిగ్విజయ్ సింగ్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆరెఎస్ఎస్?లో సామాన్య కార్యకర్త నుంచి ప్రధానిగా మోదీ ఎదిగిన విధానాన్ని ఆయన ప్రశంసించారు. ఇది బీజేపీ, ఆర్ఎస్ఎస్?కు ఉన్న సంస్థాగతమైన శక్తి అని కొనియాడారు. దీంతో వివాదం చెలరేగింది. హస్తం పార్టీ నేతలు ఆయనపై మండిపడ్డారు. అయితే ఈ విషయంపై దిగ్విజయ్ ఆదివారం యూటర్న్ తీసుకున్నారు. శనివారం నాటి తన వ్యాఖ్యలపై స్పందించమని విలేకరులు అడిగినప్పుడు, ప్రతి సంస్థకు బలోపేతం అవసరమని అన్నారు. "50 సంవత్సరాలుగా నేను కాంగ్రెస్ పార్టీతో ఉన్నాను. నేను అసెంబ్లీలో, పార్లమెంటు, పార్టీలో ఈ మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాను. నాకు ఆర్ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతంతో ప్రాథమిక విభేదాలు ఉన్నాయి. నేను ఆ సిద్ధాంతాలకు వ్యతిరేకం. ఆర్ఎస్ఎస్, బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాను.



పోరాడుతూనే ఉంటాను" అని దిగ్విజయ్ సింగ్ తెలిపారు.

### 'ఆ పోస్టును బీజేపీ వక్రీకరిస్తోంది'

ఇదిలా ఉండగా, కాంగ్రెస్ నాయకురాలు సుప్రియా శ్రీనాతే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దిగ్విజయ్ పోస్ట్ ఉద్దేశాన్ని బీజేపీ వక్రీకరిస్తోందని తాను భావిస్తున్నానని అన్నారు. ద్వేషాన్ని వ్యాప్తి చేసే, మహాత్మా గాంధీని చంపిన గాడ్సే నుంచి ప్రేరణ పొందే సంఘ్ నుంచి తాము ఏమీ నేర్చుకోవాల్సిన అవసరం లేదన్నారు. బ్రిటిష్ పాలకుల అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య పోరాటం చేసిందని గుర్తు చేశారు.

# సంపాదకీయం

## జాతికి తలవంపులు తెచ్చే మాటలు

తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో హద్దులు చెరిగిపోతున్నాయి. ముతక భాషే వాడుక భాషగా మారింది. ఆయా పార్టీల ముఖ్య నాయకులకు ఒకరి పొడ మరొకరికి గిట్టడం లేదు. పరస్పరం గౌరవించుకునే సంస్కృతి స్థానంలో కక్షలు, కార్పణ్యాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారం కోల్పోవడానికి స్వయంకృతాపరాధమే కారణమన్న వాస్తవాన్ని విస్మరించి రాజకీయ ప్రత్యర్థులపై కక్షలు పెంచుకుంటున్నారు. రాష్ట్రాలు విడిపోయి పుష్కర కాలం అవుతున్నా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని రాజకీయ సమీకరణాలు అక్కడా ఇక్కడా ప్రభావం చూపుతున్నాయి. అయితే ఈ రాజకీయ రొచ్చులో రెండు రాష్ట్రాల ప్రజల సఖ్యత మాత్రం పదిలంగా ఉండటం గమనార్హం! గత ఎన్నికల్లో తెలంగాణలో కేసీఆర్, ఆంధ్రప్రదేశ్‌లో జగన్ అధికారాన్ని కోల్పోయారు. వారు ఇరువురూ అధికారంలో ఉన్నప్పుడు సఖ్యతతో మెలిగారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు, తెలంగాణలో రేవంత్‌రెడ్డి అధికారంలో ఉన్నారు. ఈ ఇరువురు నాయకుల మధ్య కూడా సఖ్యత ఉంది. అయితే అధికారం కోల్పోయిన పార్టీలు అసహనంతో రగిలిపోతున్నాయి. ఇటు కేసీఆర్ అండ్ కోకు, అటు జగన్ అండ్ కోకు ఈ ఇద్దరు ముఖ్యమంత్రుల పొడ గిట్టడం లేదు. రాజకీయ ప్రత్యర్థులను ఇబ్బందులపాల్జేయడానికి కేసీఆర్ అండ్ కో%-%జగన్ అండ్ కో ఒకరికొకరు ఆదర్శంగా మెలుగుతుండటం విశేషం. నిన్నటి వరకు ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యమేలిన ముతక భాష ఇప్పుడు తెలంగాణలోకి కూడా దిగుమతి అయింది. రప్పా రప్పా నరుకుతామని జగన్‌రెడ్డి మొదలెట్టిన రణన్నినాదాన్ని ఇప్పుడు భారత రాష్ట్ర సమితి నాయకులు కూడా అందిపుచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో రెండేళ్లుగా ఫాంహౌజ్‌కే పరిమితమైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తాజాగా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దునుమాడారు. రేవంత్‌రెడ్డి సైతం నేను తక్కువ తిన్నానా అంటూ దుమ్మెత్తిపోశారు. ఆ వెంటనే మాజీ మంత్రి కేటీఆర్ రంగప్రవేశం చేశారు. ఈ క్రమంలో ఈ ముగ్గురూ భాష విషయంలో హద్దులు మీరారు. రెండేళ్లుగా చప్పుడు లేకుండా ఫాంహౌజ్‌కే పరిమితమైన కేసీఆర్ ఇకపై తోలు తీయడానికి తానే స్వయంగా రంగంలోకి దిగబోతున్నట్టు ప్రకటించడం చర్చనీయాంశమైంది. ఉన్నట్టుండి కేసీఆర్ క్రియాశీలం ఎందుకయ్యారంటూ కాంగ్రెస్ నాయకులు ఆరా తీయడం మొదలుపెట్టారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మళ్లీ ముడి సరుకుగా మార్చుకొని తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ సెంటిమెంటును రగిలించడానికి కేసీఆర్ ప్రయత్నించడం కూడా చర్చనీయాంశం అవుతోంది. తెలంగాణ ఏర్పడి పన్నెండేళ్లవుతోంది. ఇప్పుడు కూడా తెలంగాణ వాదం పనిచేస్తుందా? తెలంగాణపై బీఆర్ఎస్‌కు మాత్రమే హక్కులు ఉన్నాయా? కాంగ్రెస్, బీజేపీలకు హక్కులు లేవా? ఆ పార్టీల నాయకులు తెలంగాణ వారు కాదా? కాంగ్రెస్ కానీ, బీజేపీ కానీ తెలంగాణ హక్కులను పణంగా పెడతాయా? వంటి ప్రశ్నలు సహజంగానే ఉత్పన్నం అవుతాయి. ఉన్నట్టుండి తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ వేడి పుట్టించడానికి వెనుక ఉన్న కారణాల విషయానికి వద్దాం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరిగే వరకు ఎన్నికలు ఎప్పుడు జరిగినా తాము అధికారంలోకి వచ్చినట్టేనని భారత రాష్ట్ర సమితి నాయకులు కలలుకంటూ వచ్చారు. అయితే బీఆర్ఎస్ తన సిట్టింగ్ స్థానాన్ని ఈ ఉప ఎన్నికలో కోల్పోయింది. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు కొంత డీలా పడ్డాయి. గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. అధికార మార్పిడి జరిగిన తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. దీంతో తాను మౌనంగా ఫాంహౌజ్‌కే పరిమితమైతే పార్టీ శ్రేణులు నీరసపడతాయని కేసీఆర్ భావించి ఉండవచ్చు. తాను బయటకు రావాలంటే ఏదో ఒక రాజకీయ అంశం కావాలి కనుక, కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను రేవంత్‌రెడ్డి వదులుకోవడానికి సిద్ధపడడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని సరికొత్త వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. తన గురువైన చంద్రబాబు మెప్పు పొందడానికి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేస్తున్నారని కేసీఆర్ అండ్ కో ఆరోపించడం ప్రారంభించారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు రాజకీయంగా కష్టం వచ్చినప్పుడల్లా చంద్రబాబును తెర మీదకు తెచ్చి రాజకీయంగా లాభపడటానికి అలవాటు పడిన ఆ పార్టీ పుష్కర కాలం తర్వాత కూడా అదే పంథాను ఎంచుకుంది. 2018లో చంద్రబాబును బూచిగా చూపించి కేసీఆర్ రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చారు. 2023 ఎన్నికల్లో ఆ పప్పులు ఉడకకపోగా తెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకు గంపగుత్తగా కాంగ్రెస్‌కు మళ్లింది. తెలంగాణ రాజకీయాల్లో నేరుగా కాలు పెట్టకూడదని చంద్రబాబు నిర్ణయించుకోవడంతో కేసీఆర్‌కు దెబ్బపడింది. దీంతో ఇప్పుడు నీళ్ల విషయంలో చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణకు, ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని కొత్త పాట అందుకున్నారు. భౌగోళికంగా తెలంగాణ రాష్ట్రం కర్ణాటక రాష్ట్రానికి దిగువన, ఆంధ్రప్రదేశ్‌కు ఎగువన ఉంది. నీళ్ల విషయంలో అన్యాయం చేస్తే గీస్తే కర్ణాటక చేయగలుగుతుంది. ఆల్మట్టి ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచుకుంటూ పోతే జూరాల ప్రాజెక్టుకు నీటి ప్రవాహం తగ్గిపోతుంది. అంతే గానీ, దిగువన ఉన్న ఆంధ్రప్రదేశ్ ఏమి నష్టం చేయగలుగుతుంది? ప్రభుత్వాలు కుమ్మక్కయినా తమను కాదని దిగువకు నీటిని తరలించడాన్ని రైతులు సహిస్తారా? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ వాసి. ఆయన తన సొంత జిల్లాకు ఎందుకు అన్యాయం చేసుకుంటారు? ఏ రాజకీయ నాయకుడైనా సొంత ప్రాంత ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయాలు చేయరు కదా?

# మానసిక స్వస్థతపై దృష్టి




మానసిక స్వస్థతపై దృష్టిమన దేశంలో ప్రభుత్వాలకూ, సమాజానికీ, కుటుంబానికీ ఎవరికీ పట్టని అత్యంత కీలకమైన సమస్యల్లో మానసిక అనారోగ్యం ఒకటి. ఆ రోగులకు కూడా హక్కులుంటా యనీ, వాటినీ పరిరక్షించాల్సి ఉంటుందని ఐక్యరాజ్యసమితి చెప్పి రెండు దశాబ్దా లవుతోంది. మానసిక అస్వస్థుల కోసం ప్రత్యేక చట్టం చేయాలని 2007లోనే సూచించింది. వేరే దేశాల మాట అటుంచి పదేళ్లపాటు మన దేశమే ఆ సంగతి పట్టించుకోలేదు. 75 ఏళ్లుగా కొనసాగుతున్న కాలం చెల్లిన చట్టాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి 2017లో పార్లమెంటు కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. కానీ ఏం లాభం? అటుతర్వాత నుంచి దేశంలో మానసిక అస్వస్థతకు లోనవుతున్నవారి స్థితిగతులేమిటో, వారికి అందించాల్సిన సహాయ సహకారాలేమిటో కేంద్రానికీ, రాష్ట్రాలకూ కూడా అక్కర లేకపోయింది. ఈ నేపథ్యంలో దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత బెంగళూరులోని నిమ్‌హాన్స్ ఆధ్వర్యాన ద్వితీయ సర్వే జరగబోతోంది. 2015%-%16లో జరిగిన తొలి సర్వే వయోజ నుల్లో మానసిక అస్వస్థతపై దృష్టి పెట్టగా, ఈసారి పిల్లలు, మహిళలు, వలసదారులతో పాటు వృద్ధుల్లో సైతం మానసిక స్థితిగతులెలా ఉన్నాయో ఆరా తీయాలని ఆ సంస్థ నిర్ణయించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మానసిక ఆరోగ్యం గురించి ఇచ్చిన నిర్వచనం సమగ్రమైనది. ఒక మనిషి తనకున్న శక్తి సామర్థ్యాలను సాకారం చేసుకోగల స్థితిలో ఉండి, జీవితంలో ఎదురయ్యే సాధారణ ఒత్తిళ్లను ఎదుర్కొంటూ తన ఉత్పాదకతతో సమాజ పురోగతికి దోహదం చేయగల శ్రేయోస్థితిని మానసిక ఆరోగ్యంగా ఆ సంస్థ నిర్వచించింది. కేవలం మానసిక వైకల్యం లేదా అస్వస్థత లేకపోవటం మాత్రమే ఆరోగ్యకరమైన మానసిక స్థితిగా చూడలేమని ఈ నిర్వచనం చెబుతోంది. ఒక అంచనా ప్రకారం మన వయోజ నుల్లో 15 శాతం మంది మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య అధికం. అక్కడ 13.5 శాతం మందికి మానసిక సమస్యలు, ఒత్తిళ్లు ఉండగా... పల్లెసీమల్లో ఇది 6.9 శాతం. శరవేగంతో సాగే పట్టణీకరణ, ఉద్యోగ అభద్రత, జీవన వ్యయం పెరగటం, వృత్తిలో నానాటికీ అధికమయ్యే పోటీ, సామాజిక మాధ్యమాలను అతిగా చూడటం, ఫోన్‌తో అధిక సమయం గడపటం, ఆన్‌లైన్ వేధింపులు వగైరాలు సమస్యకు కారణమవుతున్నాయి. దురదృష్టమేమంటే ఇతర సమస్యల్లా మానసిక అనారోగ్యాన్ని వెనువెంటనే గుర్తించటం సాధ్యం కాదు. తమను చిన్నచూపు చూస్తారనే భయంతో ఆ స్థితిలోకెళ్లినవారు ఎవరికీ చెప్పుకోరు. తొలి దశలో వారిని గుర్తించటం కూడా కష్టం. అలాంటివారు అప్పుడప్పుడు అస్వాభావికంగా, అసహజంగా లేదా విచిత్రంగా ప్రవర్తించినా అది ఆ క్షణంలో వచ్చిపడిన సమస్యకు తక్షణ స్పందనగా పరిగణిస్తారు. తీరా గుర్తించేసరికి అప్పటికే చేతులు దాటిపోయిన స్థితి ఏర్పడవచ్చు. అందుకే ఈసారి సర్వే మానసిక అనారోగ్యం విస్తృతి ఎలావుందో, దాని పర్యవసానంగా వచ్చే వైకల్యం, అందువల్ల సామాజికార్థిక స్థితిగతుల్లో మార్పు, అలాంటివారి సంరక్షణకు తోడ్పడే మార్గాలు, సేవల లభ్యత వగైరాలను కూడా పరిశీలించబోతోంది. సమాజంలో ఎక్కువగా ఏయే గ్రూపులు ఇలాంటి అనారోగ్య స్థితికి లోనవుతున్నాయో, వాతావరణ పరిస్థితుల ప్రభావం ఏమిటో కూడా తెలుసుకునే ప్రయత్నం చేస్తుంది. మన దేశంలో జనాభాకు తగినట్టు వైద్యులు లేరు. ఇక మానసిక అనారోగ్యానికి చికిత్స చేసేవారైతే చాలా అరుదు. లక్షమందికి కనీసం ముగ్గురు మానసిక వైద్యులుండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన. కానీ మనకు లక్షమందికి 0.75 శాతం మందే ఉన్నారు! 2022లో కేంద్రం టెలీ%-%మానస్ పేరుతో మానసిక ఆరోగ్య కార్యక్రమం మొదలుపెట్టింది. దానికి రోజుకు సగటున 2,500 ఫోన్ కాల్స్ వస్తున్నాయంటే ఈ సమస్య ఎంతగా ఉందో అర్థమవుతుంది. ఇకనైనా సమగ్ర విధాన రూపకల్పనపై దృష్టి సారించాలి. పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయాల వరకూ కౌన్సెలర్లు తగినంత మంది అందుబాటులో ఉండేలా, ప్రజల్లో దీనిపై అవగాహన పెరిగేలా చూడాలి. ఈ సమస్య వల్ల మన ఆర్థిక వ్యవస్థకు కలుగుతున్న నష్టంతో పోలిస్తే దానికి కేటాయించే నిధులు పెద్ద ఎక్కువేం కాదు.

# చెక్‌డ్యాంలపై దాడి భవిష్యత్తుపై దాడే!



ఉమ్మడి ఏపీలో దశాబ్దాల పాటు నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ రైతులు నిరుత్సాహానికి గురయ్యారు. అస్థిర వర్షాలు, నిరంతర కరువులతో పూర్తిగా నిరాశలో కూరుకుపోయారు. అట్లాంటి కష్టకాలంలో చెక్‌డ్యాంలు వారిలో కొత్త ఆశలు కలిగించాయి. కాలక్రమంలో చెక్‌డ్యాంలు సాగునీటి భద్రతకు మూలస్తంభాలుగా నిలిచాయి. అవి అన్నదాతలను నిరాశ, నిస్పృహల నుంచి ఆశాభరిత జీవితం వైపు నడిపించాయి. వాగులు, నదులపై కాంక్రీట్, మట్టి, రాళ్లతో తక్కువ వ్యయంతో కట్టిన అడ్డుగోడలే చెక్‌డ్యాంలు. ఇవి వర్షపు నీటిని నిల్వ చేసేందుకు బాగా ఉపయోగపడతాయి. ఇవి నీటి ప్రవాహాన్ని తగ్గిస్తాయి. మట్టి కోతకు గురికాకుండా అరికడతాయి. భూమిలోకి నీరు ఇంకేలా చేసి భూగర్భజలాలు పెరిగేందుకు దోహదపడతాయి. కరువు పీడిత ప్రాంతాల్లో వర్షపు నీటి సేకరణకు ఇవి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఉత్తమ పరిష్కార మార్గాలు. వర్షాభావ ప్రాంతాల్లో భూగర్భ జలాల రీచార్జిలో చెక్‌డ్యాంలు కీలకపాత్ర పోషిస్తాయని అంతర్జాతీయ నీటి నిర్వహణ సంస్థ (ఐడబ్ల్యూఎంఐ) పేర్కొన్నది. ఇవి ఉపరితల నీటి ప్రవాహాలను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచుతాయని, నీటి భద్రతను మెరుగుపరుస్తాయని, వాతావరణ మార్పులను నిరోధిస్తాయని ఈ సంస్థ విస్తృత అధ్యయనంలో నిరూపితమైంది. చెక్‌డ్యాంల నిర్మాణ ఫలితంగా వ్యవసాయ దిగుబడులూ పెరిగాయని ఈ సంస్థ నొక్కిచెప్పింది. ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థలు (ఎఫ్ఏవో, యూఎన్‌డీపీ, యూఎన్ఈపీ) చెక్‌డ్యాంల నిర్మాణానికి మద్దతిస్తున్నాయి. ఎఫ్ఏవో తన వాటర్‌షెడ్ మార్గదర్శకాల్లో చెక్‌డ్యాంలను చేర్చింది. కరువు నివారణ ప్రాజెక్టుల్లో భాగంగా చెక్‌డ్యాంల నిర్మాణానికి యూఎన్‌డీపీ నిధులను సమకూర్చింది. ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాన్ని (ఎస్‌డీజీ-6: శుభ్రమైన నీరు, పారిశుద్ధ్యం) సాధించేందుకు తక్కువ ఖర్చుతో కూడిన, వికేంద్రీకృత పరిష్కారాలుగా చెక్‌డ్యాంలను ఐరాస గుర్తించింది. భారతదేశంలో చెక్‌డ్యాంల నిర్మాణాలకు సంబంధించి చారిత్రక మూలాలున్నాయి. ఇవి పూర్తిగా కొత్త నిర్మాణాలేమీ కావు. శతాబ్దాల నుంచి నీటిసంరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. సింధు లోయ నాగరికత కాలంలోనే ధోలవీర, హరప్పా ప్రాంతాల్లో చిన్న డ్యాంలు, చిన్నచిన్న కట్టల నిర్మాణాల ఉన్నట్టు ఆధారాలు లభించాయి. క్రీ.శ. 2వ శతాబ్దంలో చోళ రాజు కరికాలుడు తమిళనాడులోని కావేరి నదిపై కట్టించిన కల్లనై డ్యాం అత్యంత ప్రసిద్ధమైన, పురాతనమైన చెక్‌డ్యాంగా చెప్పవచ్చు. ఇది ఇప్పటికీ వినియోగంలో ఉండి, సాగునీటి అవసరాలను తీరుస్తున్నది. అంతేకాదు, ప్రపంచంలో ఇంకా వాడుకలో ఉన్న అతి పురాతన సాగునీటి ప్రాజెక్టుల్లో ఇది కూడా ఒకటి కావడం విశేషం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 1960లలో చెక్‌డ్యాంల నిర్మాణాలు మొదలయ్యాయి. కరువు ప్రాంతాల అభివృద్ధి (డీపీఏపీ) వంటి కార్యక్రమాలు కరువు ప్రభావిత ప్రాంతాల్లో భూగర్భ జలాల రీచార్జికి ఎంతగానో దోహదపడ్డాయి. 1980-90లలో రాజస్థాన్, గుజరాత్‌లో ఎన్జీవోలు, పలు సంస్థల ప్రభావంతో వీటి నిర్మాణాలు ఊపందుకున్నాయి. రైతులను కరువు నుంచి కాపాడుతున్న చెక్‌డ్యాంలు ఇప్పుడు తెలంగాణకు అత్యంత అవసరం. ఇవి అన్నదాతలకు జీవనాధారం కల్పించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకూ తోడ్పడతాయి. తెలంగాణ ఏర్పడకముందు ఉమ్మడి ఏపీ ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో ఆంధ్ర, రాయలసీమల ప్రాంతాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది. దాంతో తెలంగాణలోని గోదావరి బెల్ట్ ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ఆంధ్ర ప్రాంతానికి పెద్దపీట వేయడం, తెలంగాణ సాగునీటి అవసరాలను గాలికొదిలేయడంతో తెలంగాణ రైతులు వర్షపునీటిపై, భూగర్భ జలాలపై ఆధారపడి వ్యవసాయం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. నాటి వలస ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో గత ఆరు దశాబ్దాలుగా అనేక చెరువులు పూడిపోయాయి. దాంతో 1960లో 48 శాతంగా ఉన్న సాగు భూమి 1998 నాటికి 11 శాతానికి పడిపోయింది. బోరుబావులు ఎండిపోవడం, పంటలు నష్టపోవడం, అప్పుల భారం పెరగడం %-% లాంటివన్నీ కలగలిసి వేలాది మంది తెలంగాణ రైతులను ఆత్మహత్యలకు పురికొల్పాయి. తెలంగాణ వ్యవసాయంపై చూపిన ఈ వివక్ష ప్రాంతీయ అసమానతలను మరింత పెంచి, స్వరాష్ట్ర ఉద్యమానికి ఒక కారణమైంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో సాగునీటిరంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. 'ప్రతి ఎకరానికి నీరు' అన్న నినాదంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు సాగునీటిరంగాన్ని ప్రధాన ఎజెండాగా ఎంచుకున్నారు. విప్లవాత్మక ఆలోచనలతో సాగునీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలకు అంకురార్పణ చేశారు. మిషన్ కాకతీయ పథకంలో భాగంగా 46 వేలకు పైగా చెరువులను పునరుద్ధరించారు. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరాన్ని నిర్మించారు. 2022 నాటికి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,250 చెక్‌డ్యాంలు నిర్మించింది. ఈ నిర్మాణాలు రెండు దశల్లో జరిగాయి. ఉత్తర తెలంగాణలోని కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో మానేరు నది, మూలవాగు వెంబడి 24 చెక్‌డ్యాంలు కట్టారు. తత్ఫలితంగా ఒకప్పుడు కరువుకు చిరునామాగా ఉన్న తెలంగాణ పల్లెలు ఇప్పుడు ధాన్యాగారాలుగా మారాయి. నదులు, వాగులకు ఇరువైపులా సాగు చేసుకునే చిన్న, సన్నకారు రైతుల జీవితాల్లో చెక్‌డ్యాంలు వెలుగులు నింపాయి. వర్షపు నీటికి అడ్డుకట్టవేసి నదులు, వాగులపై చిన్నపాటి జలాశయాలను సృష్టించడంతో ఏడాది పొడవునా సాగునీళ్లు అందుబాటులోకి వచ్చాయి. మోటర్ల సాయంతో ఖరీఫ్, రబీ సీజన్లలో సాగు సాధ్యమైంది. భూగర్భ జలాలు 5-10 అడుగులు పెరిగి బావులు మళ్లీ నిండాయి. పంట దిగుబడి స్థిరంగా ఉండి, సాగు ఖర్చులు తగ్గి రైతుల ఆదాయం పెరిగింది. చేపల పెంపకం అదనపు ఆదాయంగా మారింది. చెక్‌డ్యాంల నిర్మాణ ఫలితంగా ఒకప్పటి బీడు భూములు వరి పొలాలుగా మారాయి. ఫలితంగా సాగు భూమి 284 శాతం పెరిగి 90 లక్షల ఎకరాలకు చేరుకున్నది. దాంతో ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్ర స్థానానికి చేరుకున్నది. రాష్ట్రం నుంచి కరువు పరారైంది. వలసలు పూర్తిగా తగ్గిపోయాయి. రైతుల ఆదాయం పెరిగి భవిష్యత్తుపై వారికి భరోసా ఏర్పడింది. కానీ, తెలంగాణ రైతులు ఎన్నడూ ఊహించని భయానక ఘటనలు ఇటీవల చోటుచేసుకుంటున్నాయి. రెండేండ్ల క్రితం మేడిగడ్డ ఘటన జరిగితే, గత 30 రోజుల్లోనే రెండు పెద్ద పర్యావరణ విధ్వంసాలు జరిగాయి. మానేరు నదిపై నిర్మించిన రెండు చెక్‌డ్యాంలలో ఈ ఏడాది నవంబర్ 21న గుంపుల-తనుగుల వద్ద, డిసెంబర్ 17న అదవి సోమనపల్లి వద్ద చెక్ డ్యాంలు కూలిపోయిన ఘటనలు జరిగాయి. వీటిపై

### అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.


నిర్మాణ లోపాల వల్లే చెక్‌డ్యాంలు కూలిపోయాయని కొందరు చెప్తున్నారు. కానీ, ఈ వాదన క్షేత్రస్థాయి పరిస్థితులకు విరుద్ధంగా ఉందనిపిస్తున్నది. ఎందుకంటే నీటిని నిల్వ చేయడానికి కట్టిన ఏ నిర్మాణంలోనైనా లోపాలుంటే, నీరు లీక్ అవుతుందే కానీ నిల్వ ఉండదు. ఉదాహరణకు, తనుగుల-గుంపుల దగ్గర మూడు చెక్ డ్యాంలు నిర్మించారు. ధ్వంసమైన చెక్‌డ్యాం ఎగువ భాగంలో మరో చెక్‌డ్యాం ఉంది. అందులో నీరు నిండుగా ఉంది. కానీ, దిగువ భాగంలోని మరో చెక్‌డ్యాంలో నిర్మాణ లోపాల వల్ల నీరు ఎప్పుడూ నిల్వ ఉండదని రైతులు చెప్పారు. మధ్యలో ఉన్న తనుగుల-గుంపుల చెక్‌డ్యాంలో అటువంటి సమస్యలు లేవు. ఈ ఏడాది వర్షాలు తగ్గుముఖం పట్టాక నవంబర్ దాకా కూడా ఈ చెక్‌డ్యాంలో పుష్కలంగా నీటి నిల్వ ఉంది. అందుకే రైతులు వందల మీటర్ల పొడవునా పైప్‌లైన్లు వేసుకొని వరి సాగు చేశారు. ఒకవేళ నిర్మాణ లోపాలుంటే రైతులు అంత మొత్తం ఖర్చు పెట్టి పైప్‌లైన్లు వేసుకునేవారు కాదు. అంతేకాదు, వాగు రెండు వైపులా దాదాపు వెయ్యి ఎకరాలకు పైగా పంటలు పండేవి కావు. మన దేశంలో పర్యావరణ చట్టాలు ఎంత కఠినంగా అమలవుతున్నాయో అందరికీ తెలుసు. ఒక్క చెట్టును నరికినా జైలు శిక్ష విధిస్తారు. అలాంటప్పుడు చెక్‌డ్యాంలను కూలకొట్టడం ఎంత పెద్ద నేరమో స్పష్టంగా అర్థమవుతున్నది. చెట్ల నరికివేతను అడ్డుకుని సుమోటో ఆదేశాలు జారీచేసే వ్యవస్థలు ఈ ఘటనలపై ఇప్పుడు మౌనం వహిస్తే ఇ లాంటి దాడులు మరిన్ని జరిగే ప్రమాదమున్నది. ఇంజినీర్లు ఫిర్యాదు చేసినా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఎవరినీ అరెస్ట్ చేయకపోవడం వల్ల ఈ దుశ్చర్యల వెనుక బలమైన అసాంఘిక శక్తులు ఉన్నట్టు స్పష్టమవుతున్నది. తమంతట తాముగా బృందాలు ఏ ర్పాటు చేసుకొని గస్తీ తిరగాల్సిన పరిస్థితి వస్తుందేమోనని రైతులు ఇప్పుడు ఆందోళన పడుతున్నారు. ఇన్నాళ్లూ మానేరు వాగు నీళ్లు వృథాగా సముద్రంలో కలిసిపోయేవి. కానీ, చెక్‌డ్యాంల నిర్మాణం తర్వాత వందల ఎకరాలు సాగులోకి వచ్చాయి. దశాబ్దాల కరువు మాయమైంది. రైతుల ఆర్థిక సమస్యలు తగ్గిపోయాయి. చెక్‌డ్యాంల మూలంగానే వ్యవసాయం బాగుపడిందని రైతులు భావిస్తున్నారు. వాస్తవానికి ఆ నిర్మాణాల వల్లనే వారు పంటలు పండించి ఆర్థిక స్థిరత్వం సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలి. ఎవ్వరి ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులపై చర్య తీసుకోవాలి. నీటి-పర్యావరణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. ఇలాంటి ఘటనలపై కఠినంగా వ్యవహరించకపోతే నదులు ఎండిపోతాయి. పొలాలు మళ్లీ బీడువారుతాయి. రైతుల ఆశలు అడుగంటిపోతాయి. అందుకే రైతుల కోసం మనందరం నిలబడదాం%ొ% చెక్‌డ్యాంలను కాపాడుకుందాం

# అభ్యర్థుల మేనిఫెస్టో లేనప్పుడు.. ఓటర్‌గా ఇదే నా మేనిఫెస్టో!

డిసెంబర్ 28న జరగనున్న తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల నేపథ్యంలో గత వారం రోజులుగా ఫోన్ మెసేజ్‌లు, కాల్స్, వాయిస్ రికార్డింగ్స్ వరదలా వస్తున్నాయి. ఓటు వేయమని విజ్ఞప్తులు, ఆత్మీయ విందులు, కాక్‌టెయిల్ డిన్నర్ పార్టీల ఆహ్వానాలు వాట్సాప్‌లో తిరుగుతున్నాయి. ఇవన్నీ బాగానే ఉన్నాయి. కానీ, ఈ ఆహ్వానాలతో పాటు ఎన్నికలు గెలిచిన తర్వాత సభ్యుల కోసం ఏం చేయబోతున్నారో తెలిపే హామీల మేనిఫెస్టో కూడా పంపిస్తే బాగుండేదన్నది నా అభిప్రాయం. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికల్లో హై బడ్జెట్ సినిమాలు తీసే వారు మాత్రమే కాకుండా, ప్రస్తుతం సినిమా తీయడమే భారంగా మారిన లో-బడ్జెట్ నిర్మాతలు కూడా పోటీ పడతారు. కొందరు తమ వ్యాపారాల రక్షణ కోసం, మరికొందరు నిజమైన మార్పు తేవాలనే ఆశతో ముందుకొస్తారు. ఎదిగిన వారంటే నాకు అభిమానమే. కానీ వారు గతంలో పొందిన ప్రభుత్వ సహాయాలు, ప్రోత్సాహకాలు ఈ తరం లో-బడ్జెట్ నిర్మాతలకు కూడా అందేలా కృషి చేస్తే వారే నిజమైన ఆదర్శాలు అవుతారు.

ఎన్నికల తర్వాత జరిగేదేంటంటే..!

నేను 2002 నుంచి ఛాంబర్ సభ్యుణ్ణి. ప్రతి రెండేళ్లకోసారి ఎన్నికలు వస్తూనే ఉన్నాయి. ఉద్దేశాలు మారుతున్నట్టు కనిపించినా, ఫలితాలు మాత్రం యథావిధిగానే ఉంటున్నాయి. ఎన్నికల తర్వాత కనిపించేది ప్రభుత్వంతో పైరవీలు చేసి బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపు జీఓలు తెచ్చుకోవడమే. కానీ లో-బడ్జెట్ సినిమాల నిర్మాణం, విడుదల, పంపిణీకి సంబంధించి ఎలాంటి స్పష్టమైన ప్రణాళికలు కనిపించవు.




### ప్రకటనలకే పరిమితమైతే...

నిర్మాతలు, పంపిణీదారులు, ఎగ్జిబిటర్లు, స్టూడియో యజమానుల సమాఖ్య అయిన ఫిల్మ్ ఛాంబర్ ప్రధానంగా రిజిస్ట్రేషన్లు, పబ్లిసిటీ క్లియరెన్స్, వివాదాల పరిష్కారం, పైరసీ నియంత్రణ వరకే పరిమితమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించే ఈ సంస్థ నిజంగా కోరుకుంటే పరిశ్రమ అభివృద్ధికి, ముఖ్యంగా లో-బడ్జెట్ సినిమాలకు గొప్ప దోహదం చేయగలదు. కానీ ప్రభుత్వ పెద్దలను కలిసిన ప్రతిసారి "గ్లోబల్ ఇండస్ట్రీ", "ప్రపంచంలోనే అతిపెద్ద ఫిల్మ్ సిటీ" వంటి ప్రకటనలకే పరిమితం అవుతోంది. తప్ప ఇప్పుడు ఇక్కడ నిర్మాతలకు, పంపిణీదారులకు, ఎగ్జిబిటర్ లకు ఉన్న సమస్యలపై ఏనాడూ ప్రభుత్వంతో ఎందుకు చర్చించరు? టికెట్ రేట్ల పెంచుడు పై ఉన్న శ్రద్ధ సినిమా నిర్మాణానికి, ఇబ్బంది లేకుండా విడుదల అవ్వడానికి, మూడంచెల వ్యవస్థ అభివృద్ధి చెందడానికి, సమస్యల పరిష్కారాలపై ఎందుకు ఉండదు?

### లో-బడ్జెట్ సినిమాలను బతికించాలి..

ఫిల్మ్ ఛాంబర్ లైఫ్ మెంబర్‌గా, వోటర్‌గా నేను కొన్ని స్పష్టమైన ప్రతిపాదనలు ముందుంచుతున్నాను ు ఇవన్నీ లో-బడ్జెట్ సినిమాల కోసం మాత్రమే. డిజిటల్ స్క్రీనింగ్ ఛార్జీలు తగ్గించాలిబీ మల్టీప్లెక్స్‌ల్లో కనీస 2 ప్రైమ్ షోలు ఇవ్వాలిబీ సెన్సార్ డేట్ ఆధారంగా విడుదల క్యూ సిస్టం అమలు చేయాలిబీ బుక్ మై షో ద్వారా వచ్చే ఆదాయంలో ఛాంబర్‌కు వాటా తీసుకుని సభ్యుల సంక్షేమానికి వినియోగించాలిబీ లొకేషన్ ఫీజులు తగ్గించాలిబీ సెన్సార్ నిబంధనల వల్ల పెరుగుతున్న ఖర్చును తగ్గించేలా కేంద్రానికి సిఫారసులు చేయాలిబీ

హామీ ఇచ్చేవారికే నా ఓటు

ప్రతి సినిమాకు ఉచిత ప్రెస్ మీట్, ప్రివ్యూ అవకాశం ఇవ్వాలి. ఇవి అమలైతే, నిర్మాణం పెరుగుతుంది. నిర్మాతలకు, పంపిణీదారులకు, ఎగ్జిబిటర్లకు మాత్రమే కాదు, ఛాంబర్‌కే ఆదాయం పెరుగుతుంది. ఎన్నికల్లో గెలిచే పదవులకు అర్థం వస్తుంది. ఈ ప్రతిపాదనలకు స్పందించి, హామీ ఇచ్చే వారికే నా ఓటు, నా సపోర్టు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....



మంథనిరూరల్, **ఆకాంక్ష డిసెంబర్ 28:** మంథని మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ సమీపంలోని కాంగ్రెస్ ఆవిర్భావ జెండా వద్ద జెండా ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఈబీ మెంబర్ శశిభూషణ్ కాచె తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ త్యాగాలు, ఉద్యమాలతో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిందని తెలిపారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ మళ్లీ దేశాన్ని నడిపించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అమలైన ఆర్టీఐ, ఆర్టీఈ, ఆహార భద్రత, అటవీ హక్కుల చట్టాలు ప్రజలకు మేలు చేశాయని, బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలతో దేశాన్ని ఇబ్బందుల్లోకి నెట్టిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### అవినీతి నిర్మూలన సంస్థ ఉమెన్ వింగ్

## వైస్ చైర్మన్‌గా వీరబోయిన నవ్య నియామకం...



పెద్దపల్లి, **ఆకాంక్ష డిసెంబర్ 28:** పెద్దపల్లి జిల్లా బి/జి మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ ఉమెన్ వింగ్ వైస్ చైర్మన్‌గా కమాన్పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన వీరబోయిన నవ్యను నియమించారు. నవ్య సేవలను గుర్తించి ఈ నియామకం చేపట్టినట్లు సంస్థ నాయకత్వం వెల్లడించింది. ఈ సందర్భంగా జాతీయ ఫౌండర్ అండ్ చైర్మన్ భయపనేని వెంకటేశ్వర్లు, నేషనల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ పొదిలి పవన్ కుమార్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రావుల తిరుపతయ్య, పెద్దపల్లి జిల్లా చైర్మన్ అలువాల రాజేందర్, ఉమెన్ వింగ్ చైర్మన్ ఆముదాల అరుణలు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. అలువాల రాజేందర్ ఆముదాల అరుణ మాట్లాడుతూ చట్టాలపై అవగాహనతో పాటు సామాజిక బాధ్యత కలిగిన వీరబోయిన నవ్యను ఉమెన్ వింగ్ వైస్ చైర్మన్‌గా నియమించడం ద్వారా మహిళల హక్కులు, సామాజిక న్యాయం, చట్ట పరమైన అవగాహన పెంపొందించడంలో సంస్థ మరింత చురుకుగా పని చేస్తుందని పేర్కొన్నారు. మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాలపై అవగాహన కల్పిస్తూ బాధితులకు మార్గనిర్దేశం చేయడంలో నవ్య కీలక పాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నియామకం సందర్భంగా వీరబోయిన నవ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన జాతీయ ఫౌండర్ అండ్ చైర్మన్ భయపనేని వెంకటేశ్వర్లు, నేషనల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ పొదిలి పవన్ కుమార్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రావుల తిరుపతయ్య, పెద్దపల్లి జిల్లా చైర్మన్ అలువాల రాజేందర్, ఉమెన్ వింగ్ చైర్మన్ ఆముదాల అరుణలకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళల హక్కుల పరిరక్షణ, చట్టాలపై అవగాహన కార్యక్రమాలు, సామాజిక సేవల ద్వారా సంస్థ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని ఆమె తెలిపారు.

### కొమురవెల్లి మండలంలో కాంగ్రెస్

## పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....



కొమురవెల్లి, **ఆకాంక్ష డిసెంబర్ 28:** సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురవెల్లి మండల కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ వేడుకల్లో సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ పాల్గొని పార్టీ చరిత్ర, విలువలను గుర్తుచేశారు. ప్రజాసేవే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రజల పక్షాన పోరాటాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. %భూాజూ% చైర్మన్ మెరుగు కృష్ణ, అయినాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిందని, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య, బత్తిని నర్సింలు, లింగంపల్లి శ్రీనివాస్, అయినాపూర్ సర్పంచ్ ఎరుపుల కృష్ణ, తపాస్పల్లి ఈగ కనకరాజు, మల్లం శేఖర్, విజేందర్, శమలపల్లి రమేష్, కంకణాల దుర్గయ్య, ఎరుపుల రాజు, ఉపసర్పంచ్ మల్లం శీను, రసులాబాద్ జనగాం శ్రీకాంత్, ముత్యం అంజయ్య గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తూ గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## మెదక్ జిల్లా ఏడుపాయలలో భక్తజనసంద్రం



మెదక్, **ఆకాంక్ష డిసెంబర్ 28:** ఉమ్మడి మెదక్ జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గ మాత ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. సెలవు రోజు కావడంతో తెల్లవారుజాము నుంచే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. మంజీర నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు అమ్మవారికి డప్పు చప్పులతో బోనాలు, ఓడిబియాలు సమర్పిస్తూ భక్తిశ్రద్ధలు చాటుకున్నారు. అమ్మవారి దయ ఉంటే అనుకున్న పనులు నెరవేరుతాయని నమ్మే భక్తులు దీర్ఘ క్యూలలో నిలబడి దర్శనం చేసుకున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో సర్వదర్శనానికి సుమారు మూడు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొనగా, డప్పుల మోతలు, శ్లోకాల నినాదాలతో ఏడుపాయల క్షేత్రం మార్మోగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఎండోమెంట్ ఈవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, భద్రత చర్యల కోసం పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సమన్వయంతో చర్యలు తీసుకోవడంతో భక్తులు ప్రశాంతంగా అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

### ఐ బొమ్మ రవి కేసులో కీలక పరిణామం..

## సీన్ లోకి మరో వ్యక్తి ఎంట్రీ

తెలుగు సినీ ప్రపంచంలో సంచలనంగా మారిన ఐబొమ్మ వెబ్?సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి , కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు దర్యాప్తులోకి మరో వ్యక్తి వచ్చి చేరారు. ప్రహ్లాద్ అనే వ్యక్తిని తాజాగా పోలీసులు విచారించారు. ప్రహ్లాద్ వెల్లేల పేరిట ఇమ్మడి రవి పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రహ్లాద్ డాక్యుమెంట్లను ఇమ్మడి రవి దొంగలించి ఆయన పేరుతో వీటిని తీసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రహ్లాద్ తన రూమ్ మేట్ అని గతంలో రవి పోలీసులకు చెప్పారు

## పార్లమెంట్ వేదికపై అరుదైన గౌరవం....




మెదక్, **ఆకాంక్ష డిసెంబర్ 28:** మెదక్ జిల్లా పాపన్నపేట మండలానికి చెందిన విద్యార్థి దేశ అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన భారత పార్లమెంటులో ప్రసంగించి ప్రత్యేక గుర్తింపు పొందాడు. పాపన్నపేట మండలం జడ్.పి.హెచ్.ఎస్ లింగాయపల్లి చీకోడ్ పాఠశాల విద్యార్థి ఏ. శివ చైతన్య పార్లమెంటులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర విద్యా శాఖకు చెందిన ఎన్‌సీఈఆర్‌టీ, ఢిల్లీ ద్వారా ఎంపికై ఈ ప్రతిష్ఠాత్మక అవకాశాన్ని విద్యార్థి సొంతం చేసుకున్నాడు. పాఠశాల తరఫున విద్యార్థి ఏ. శివ చైతన్యతో పాటు ఉపాధ్యాయుడు కిషన్ ప్రసాద్‌ను పార్లమెంట్ కార్యక్రమానికి ఆహ్వానించారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థి ప్రసంగం అందరినీ ఆకట్టుకోగా, లోకసభ స్పీకర్ ఓం బిర్లా విద్యార్థి ప్రతిభను ప్రశంసిస్తూ ఉపాధ్యాయుడిని కూడా అభినందించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి ఈ స్థాయికి చేరుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాపన్నపేట మండలం నుంచి పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థి బృందం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. శివ చైతన్య సాధించిన విజయం మండలంలోని విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని వారు అన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ వర్గం ఈ ఘనతపై ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

### ముస్త్యాల గ్రామ నూతన

## సర్పంచ్ కు ఘనంగా సన్మానం....



గోదావరిఖని, **ఆకాంక్ష డిసెంబర్ 28:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ సుంకరి మహేష్, ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణ ను వారి మిత్రమండలి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... నన్ను ఆదరించి నామీద నమ్మకంతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముస్త్యాల గ్రామానికి ఎల్లవేళలా వారితో మమేకమై ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం ఎల్లవేళల కృషి చేస్తానని ఆయన అన్నారు. నేను చెప్పిన హామీలు తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి మిత్రులు షేక్ జమీల్ హుస్సేన్, కొండ్ర అంజయ్య, కాపుర బోయిన సతీష్, షేక్ గౌస్ పాషా, షేక్ యాకుబ్, షేక్ ఇంతియాజ్, షేక్ తాజుద్దీన్ బాబా, గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బేరపున్నం చందర్, సుందిల్ల రాజు, బొడ్డుపెల్లి రవి, సిద్ద శేఖర్, సుందిల్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

### జీలకుంట గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న

## పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి....





ఓదెల, **ఆకాంక్ష డిసెంబర్ 28:** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి ఓదెల మండలం జీలకుంట గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జీలకుంట గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు చర్లపల్లి రాజు కుమారుడు అభినవ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం స్వగ్రామానికి చేరుకున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి వారి నివాసానికి వెళ్లి అభినవ్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా అభినవ్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం జీలకుంట గ్రామంలో ఇటీవల వార్డు సభ్యులుగా ఎన్నికైన అగ్గి శ్రీనివాస్ గౌడ్, వంగల భాస్కర్ రెడ్డి సతీమణి వంగల సంధ్యలను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులుగా గ్రామ అభివృద్ధి కోసం బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా ముందుకు సాగాలని హితవు పలికారు. ఇదే సందర్భంగా జీలకుంట గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు పాకాల రవీందర్ రెడ్డి తండ్రి పాకాల రాజిరెడ్డి ఇటీవల మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లిన గుజ్జుల రామకృష్ణ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు కోమల ఆంజనేయులు, రాంరెడ్డి, పుల్లూరి పృథ్వీరాజ్, సిరిసెటి వీరస్వామి, నల్లగొని వెంకటేష్, బిక్షపతి, రెడ్డి శంకర్, అక్షయ్, రమేష్, కృష్ణ, శ్రీనివాస్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీజేపీ నేతల పరామర్శలు, నివాళులు..

ఓదెల **ఆకాంక్ష డిసెంబర్ 28:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని కొమిరే గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు పోలోజు శ్రీహరి ఇటీవల జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలు విరగడంతో, ఆయన నివాసానికి బీజేపీ నాయకులు వెళ్లి పరామర్శించారు. గాయాల కారణంగా బాధపడుతున్న శ్రీహరికి పార్టీ నేతలు ధైర్యం చెప్పి మనోధైర్యాన్ని పెంపొందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులను కూడా ఓదార్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీజేపీ ఓదెల మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్, జిల్లా నాయకులు తీర్థాల కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు రామినేని రాజేంద్రప్రసాద్, మద్దెల అజయ్ తదితరులు పాల్గొని శ్రీహరి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని నేతలు భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఓదెల మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు పాకాల రవీందర్ రెడ్డి తండ్రి పాకాల రాజిరెడ్డి ఇటీవల మృతి చెందడంతో, వారి నివాసానికి వెళ్లిన బీజేపీ నాయకులు రాజిరెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ నివాళుల కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రూప్ రెడ్డి, ఆది రెడ్డి, జిల్లా నాయకులు తీర్థాల కుమారస్వామి, బీజేవైఎం నాయకులు పృథ్వీరాజ్, చర్లపల్లి రాజు, మద్దెల అజయ్‌తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీకి సేవలందించిన రాజిరెడ్డి సేవలను ఈ సందర్భంగా నేతలు గుర్తు చేసుకున్నారు.

## స్త్రీనిధి ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలి....



నాగర్ కర్నూల్, **ఆకాంక్ష డిసెంబర్ 28:** స్త్రీనిధి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి న్యాయం చేయాలని స్త్రీనిధి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయనను కలిసిన అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. సంస్థలో అక్రమాలకు పాల్పడుతూ దీర్ఘకాలంగా కొనసాగుతున్న రిటైర్డ్ మేనేజింగ్ డైరెక్టర్‌ను వెంటనే తొలగించాలని ప్రభుత్వానికి సూచించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎంక్వయిరీ కోసం జారీ చేసిన జీవో నంబర్ 523కు ఏడాది పూర్తయినా ఇప్పటివరకు విచారణకు సంబంధించిన ఎలాంటి పురోగతి లేకపోవడం ఆందోళనకరమని తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి చొరవ తీసుకొని నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ జరిపి రాష్ట్రంలోని 64 లక్షల మంది మహిళలకు న్యాయం జరిగేలా అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నాగపూర్ రాములు సహా ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.ం

### ఘనంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ

## 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



ఓదెల, **ఆకాంక్ష డిసెంబర్ 28:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం హరిపురం గ్రామంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరిపారు. అనంతరం బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కును అందజేసి పార్టీ సేవా దృక్పథాన్ని చాటారు. ఈ సందర్భంగా గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన చారిత్రక పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సామాజిక న్యాయం, సమానత్వం కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలుగా పేర్కొన్నారు. పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నేటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని, పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మక్కన్ సింగ్, ఎంపీ వంశీకృష్ణ, పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న నాయకత్వంలో ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎడవెల్లి విజపాల్ రెడ్డి, అమ్ముల రజిత బిక్షపతి, ఓదెల దేవస్థానం ధర్మకర్త గంట రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్, వార్డు సభ్యులు బొమ్మ ఐలయ్య, కాసారపు చిన్న ఐలయ్య, గాజుల శివశంకర్, గుండేటి మహేందర్, తోట్ల నాగయ్య, కాసారపు నాగేంద్రబాబు, గుండేటి కిష్టస్వామి, తుమ్మల సురేష్, మాకోటి రాజయ్య, గుండేటి కనుకయ్య, మాకోటి లింగయ్య తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.


### నాగర్‌కర్నూలు జిల్లా పాలెం

## గ్రామంలో ప్రతిభకు పురస్కారం..




నాగర్‌కర్నూల్, **ఆకాంక్ష డిసెంబర్ 28:** నాగర్‌కర్నూలు జిల్లా బిజనేపల్లి మండలం పాలెం గ్రామంలో గ్రామ నిర్మాత, గ్రామ శిల్పి తోటపల్లి సుబ్రహ్మణ్య శర్మ (సుబ్బయ్య) శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం పాలెంలోని తోటపల్లి సుబ్రహ్మణ్య శర్మ మారకొన్నత పాఠశాల ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి, వ్యాసరచనలో విశేష ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. కారణజన్ముడు సుబ్బయ్య" అనే అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించగా, పాలెం వ్యవసాయ అగ్రికల్చర్ బి.ఎస్.సి.కి చెందిన విద్యార్థులు ప్రతిభను చాటారు. ఈ పోటీల్లో జే.యామిని తొలి స్థానం సాధించి రూ.3000 నగదు బహుమతిని అందుకున్నారు. ప్రథమ సంవత్సరం చదువుతున్న రావూరి కౌళిని ద్వితీయ స్థానం సాధించి రూ.2000 బహుమతి పొందారు. అజిత్‌కుమార్‌కు రూ.1000 ప్రోత్సాహక బహుమతి లభించింది. సుబ్బయ్య శతజయంతి వేడుకలలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు బుడ్డయ్య, మోహన్‌బాబు, బాలకృష్ణయ్యలు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గాడి సురేందర్, కృష్ణ గౌడ్, రావూరి వనజతో పాటు గ్రామ ప్రముఖులు, విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓదెలలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో 2026 27కు వివిధ హక్కులు, సేవల నిర్వహణకు టెండర్లు...


దేవాదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం
ఓదెల గ్రా || ఓమం||, జి : పెద్దపల్లి
లేఖ నెం. SMSD/2025
తేది: 26-12-2025
టెండర్-కం బహిరంగ వేలముల ప్రకటన

ఓదెల, **ఆకాంక్ష డిసెంబర్ 28:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్ర పరిధిలో ఉన్న ప్రముఖ శైవక్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ హక్కులు, పనులు, సేవల నిర్వహణకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం మరియు దేవస్థానం నిర్వహణలో భాగంగా టెంకాయలు, గుమ్మడికాయల విక్రయ హక్కు, కిరాణా మరియు పూజ సామాగ్రి విక్రయ హక్కు, పేలాలు%-%పుట్నాలు అమ్ముకునే హక్కు, వంట చెరుకు విక్రయ హక్కు, వాహనాల పార్కింగ్ నిర్వహణ, కూల్ డ్రింక్స్ విక్రయ హక్కు, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసే హక్కు, పూలు పూల దండల విక్రయ హక్కు, తల్లి ఆరాధన హక్కు, ఫోటోగ్రఫీ హక్కు, తలనీలాలు పోగు చేసే హక్కు, లడ్డు, పులిహోర ప్రసాదం విక్రయ హక్కుతో పాటు ఇతర సేవలు, సరఫరాలకు సంబంధించిన టెండర్లు జారీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ టెండర్ దరఖాస్తులను 06-01-2026 తేదీ ఉదయం 10.00 గంటల వరకు మాత్రమే స్వీకరిస్తామని, నిర్ణీత గడువు దాటిన తర్వాత అందే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోబోమని అధికారులు స్పష్టం చేశారు. టెండర్‌కు సంబంధించిన అర్హతలు, షరతులు, నిబంధనలు, ఫీజు వివరాలు మరియు పూర్తి సమాచారం కోసం ఆసక్తి గల అర్హులైన వ్యక్తులు, సంస్థలు, కాంట్రాక్టర్లు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం కార్యాలయాన్ని ప్రత్యక్షంగా సంప్రదించాలని సూచించారు. దేవస్థానం అభివృద్ధికి తోడ్పడాలనుకునే అర్హులైన వ్యక్తులు, సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ పవిత్ర క్షేత్ర అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని దేవస్థానం అధికారులు విజ్ఞప్తి చేశారు.

### లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ పూర్వ

## విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..






గోదావరిఖని, **ఆకాంక్ష డిసెంబర్ 28:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మార్కండేయ కాలనీలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ప్రాంగణంలో 1999-2000 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఎన్నో సంవత్సరాల విరామం అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ బాల్యస్మృతులను, పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా తమ జీవితాలకు దిశానిర్దేశం చేసిన ఉపాధ్యాయులు, ఉపాధ్యానీలకుపూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. విద్యా బోధనతో పాటు క్రమశిక్షణ, విలువలు నేర్పిన గురువుల సేవలను వారు కొనియాడారు. పాఠశాలలో గడిపిన రోజులు, తరగతి గదుల్లోని అనుభవాలు, మిత్రత్వాల మాధుర్యం గురించి పూర్వ విద్యార్థులు పరస్పరం గుర్తుచేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో శ్రీలత రెడ్డి, సుకాంత్, రవి, మాధవి, రషీద్, మామిడి సతీష్‌తో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్నేహబంధాల విలువను చాటుతూ, గురు-శిష్య అనుబంధాన్ని మరింత బలపరిచేలా ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం గోదావరిఖనిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఆకాంక్ష
సోమవారం- 29 -డిసెంబర్ - 2025

## వనపర్తి జిల్లా వట్టెం నవోదయ విద్యార్థుల విజ్ఞాన ప్రతిభకు రాష్ట్ర స్థాయి గుర్తింపు....





బీజనేపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 28:** జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 26, 27, 28 తేదీల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పారామిత విద్యాసంస్థ ఆవరణలో నిర్వహించిన రాష్ట్రస్థాయి చెకుముకి వైజ్ఞానిక ప్రతిభ ప్రదర్శనలో వనపర్తి జిల్లా వట్టెం జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులు అసాధారణ ప్రతిభను చాటారు. వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించి విద్యాసంస్థకు గర్వకారణంగా నిలిచారు.వట్టెం జవహర్ నవోదయ విద్యాలయానికి చెందిన రీటా జాస్మిన్ (10వ తరగతి), హరిప్రియ (9వ తరగతి), లేపాక్షి రాజ్ (8వ తరగతి) విద్యార్థులు ముందుగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీల్లో, అనంతరం జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వివిధ ప్రతిభాపాటవ పరీక్షలు, శాస్త్రీయ ప్రదర్శనలు, ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుతూ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో వట్టెం జవహర్ నవోదయ విద్యాలయానికి ద్వితీయ స్థానాన్ని అందించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్య అతిథులు నవోదయ విద్యాలయానికి సైన్స్ కిట్, మైక్రోస్కోప్‌ను బహుమతిగా అందజేశారు. అలాగే ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందించి ప్రోత్సహించారు. శాస్త్రీయ దృక్పథం, పరిశోధనాత్మక ఆలోచన, సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వట్టెం నవోదయ విద్యార్థుల ప్రతిభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చిన విద్యార్థులను వట్టెం జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు,ఉపాధ్యాయేతర సిబ్బంది హృదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థుల విజయం వెనుక ఉపాధ్యాయుల కృషి, విద్యాలయంలోని అనుకూల విద్యావాతావరణం ప్రధాన కారణమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థులు సత్తా చాటాలని ఆకాంక్షించారు.

### లద్నాపూర్ గ్రామంలో ఘనంగా
## కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ...



రామగిరి, **ఆకాంక్ష డిసెంబర్ 28:** శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు లద్నాపూర్ గ్రామంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు తోగారి చంద్రయ్య ఉపసర్పంచ్ అడ్డూరి శ్రీకాంత్ వార్డ్ సభ్యులు మల్లారపు స్వామి, అడ్డూరి శైలజ సురేష్ మరియు సీనియర్ నాయకులు స్వామి గౌడ్ గారు 2 ఫిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు గొర్రె నరేష్ గండి ప్రవీణ్ జెమిల్ అడ్డూరి ప్రవీణ్ రతన్ రాజేశం వేముల సత్యం కరుపాక సధనందం తాళ్లపల్లి నారాయణ లదునూరి మల్లేష్ తాంద్ర ప్రవీణ్ పొట్ల శ్రీనివాస్ పొట్ల తిరుపతి ఇనుముల అశోక్ యూత్ సభ్యులు రొడ్డ రమేష్ అసం పవన్ అడ్డూరి రాజకుమార్ ఈర్ల శివ అల్లి అరెల్ల కళ్యాణ్ వేల్పుల సాగర్ పులి సాయి తదితరులు పాల్గొన్నారు

### నూతన సర్పంచ్ ను సన్మానించిన
## సుందరం ఫౌండేషన్ సభ్యులు...



రామగిరి,**ఆకాంక్ష డిసెంబర్ 28:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన పల్లె ప్రతిమ పీవీరావును ఆదివారం కమాన్ పూర్ మండలానికి చెందిన సుందరం ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కమాన్ పూర్ మాజీ ఎంపీటీసీ, సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకట స్వామి పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రజలకు మరింత చేరువ కావాలని ఆయన ఆకాంక్షించారు. ఎంపీటీసీగా, సర్పంచ్ గామరోసారి సర్పంచ్ గా గెలవడం ప్రజలలో వారికి ఉన్న పట్టుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, దండే తిరుపతి, కుక్క వరప్రసాద్ పాల్గొన్నారు.

## వలస కార్మికులకు దుప్పట్లు పంపిణీ....



రామగిరి,**ఆకాంక్ష డిసెంబర్ 28:** రామగిరి మండలం సెంటినరీకాలనీలో నివాసం ఉంటున్న వలస కార్మికులకు ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు చిలువేరు స్వామి తమ సొంత ఖర్చులతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాస్వామిమాట్లాడుతూ..జిల్లాలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉదయం,సాయంత్రం వేళల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, దీంతో వలస కార్మికులు సరైన వసతులు లేక చలికి తట్టుకోలేక బయటకు రావాలంటేనేభయపడుతున్నారన్నారు.గతనాలుగుసంవత్సరముల నుండి చలికాలం వలస కార్మికులకు 20 నుండి 30 మందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంగళ రాములు, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

### యాదవ సంఘం ప్రతిభాకారుడి
## కొమ్మ కుమార్ యాదవ్ కు ప్రత్యేక గుర్తింపు...



గోదావరిఖని,**ఆకాంక్ష డిసెంబర్ 28:** రామగుండం నగర యాదవ సంఘం ఆధ్వర్యంలో ఇటీవలి కార్యక్రమంలో యాదవ ముద్దు బిడ్డ యూట్యూబ్ రంగంలో పలు లఘు చిత్రాలు నిర్మించి, నటనలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించిన కళామతల్లి బిడ్డ, కొమ్మ కుమార్ యాదవ్ కి విశేష గౌరవం ప్రకటించబడింది.తెలంగాణ ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కుమార్ యాదవ్ ను స్టేట్ బోర్డు సభ్యుడిగా నియమించడంతో పాటు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా కూడా ప్రమోట్ చేశారు. ఈ ఘన సందర్భంలో యాదవ సంఘం తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేయడమే కాకుండా ఆసిస్సులు కూడా అందజేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు పాతిపెల్లి రవి కుమార్ యాదవ్, బోయిని మల్లేష్ యాదవ్, మేకల పోశం యాదవ్, కొమ్మ చందు యాదవ్, సకినాల ప్రతాప్ యాదవ్ తదితరులు పాల్గొని కుమార్ యాదవ్ గారికి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం యువ కళాకారులకి ప్రోత్సాహకారిగా నిలిచిన ఘనదృష్టి సాక్ష్యంగా కొనసాగింది.

## నాగర్‌కర్నూల్ జిల్లాలో నేషనల్ హైస్కూల్‌కు ఎమ్మెల్యే చేయూత...

### కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు రూ.5 లక్షల నిధుల కేటాయింపు...
### పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచల్ల రాజేష్ రెడ్డి...




నాగర్‌కర్నూల్, **ఆకాంక్ష డిసెంబర్ 28:** సమాజంలో ఒక విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదిగినప్పుడే అతను చదివిన పాఠశాలకూ గుర్తింపు వస్తుందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచల్ల రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని నేషనల్ హై స్కూల్‌లో 1987 పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నేషనల్ హై స్కూల్ జాతీయ విద్యా సంఘం ఆధ్వర్యంలో ఎన్నో దశాబ్దాలుగా వేలాది మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిందని ఆయన అన్నారు. జాతీయ విద్యా సంఘం మాజీ మంత్రివర్యులు స్వర్గీయ పుట్టపాగ మహేంద్రనాథ్ గారి సారథ్యంలో పనిచేసిన ఉపాధ్యాయ బృందం నిబద్ధత, కృషి వల్ల ఈ పాఠశాల రాష్ట్ర స్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అనేక మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన నేషనల్ హై స్కూల్ గురించి ఎంత చెప్పినా తక్కువేనని ప్రశంసించారు. ప్రస్తుతం జాతీయ విద్యా సంఘం ఆధ్వర్యంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తమ దృష్టికి తీసుకువచ్చారని, విద్యాభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నియోజకవర్గంలో విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నానని తెలిపారు. ఈ క్రమంలో నేషనల్ హై స్కూల్ విద్యార్థుల కోసం ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు రూ.5 లక్షల నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.ఆర్థికంగా స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తే, అది నిరుపేద విద్యార్థులకు గొప్ప బాసటగా నిలుస్తుందని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. విద్యార్థి జీవితం మరపురాని మధుర జ్ఞాపకమని, 35 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న సహచరులు నేడు ఒకచోట కలుసుకొని ఆ జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం జీవితంలో గొప్ప వరమని అన్నారు. ఇలాంటి సమ్మేళనాల వల్ల స్నేహ భావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన సీనియర్ జర్నలిస్ట్, నేషనల్ హై స్కూల్ పూర్వ విద్యార్థి అబ్దుల్లా ఖాన్‌తో పాటు ఆయన మిత్రబృందాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జాతీయ విద్యా సంఘం కరెస్పాండెంట్ అబ్దుల్లా ఖాన్, సంఘ సభ్యులు రేవల్లి తిరుపతిరెడ్డి, సంతపూరి మురళి, సోమీశెట్టి శ్రీధర్, పాఠశాల రిటైర్డ్ ఉపాధ్యాయులు, ప్రస్తుత ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజినేపల్లి మండలం పాలెం గ్రామానికి కీర్తిప్రతిష్ఠలు తీసుకొచ్చిన మహనీయుడు పాలెం సుబ్బయ్య...







బిజినేపల్లి, **ఆకాంక్ష డిసెంబర్ 28:** సాధారణ వ్యక్తిగా జన్మించి అసాధారణ సేవలతో పాలెం గ్రామాన్ని అభివృద్ధి శిఖరాలకు చేర్చిన మహనీయుడు పాలెం సుబ్బయ్య అని ఆయన తనయుడు తోటపల్లి శ్రీనివాస శర్మ కొనియాడారు. తోటపల్లి సుబ్రహ్మణ్య శర్మ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం పాలెం గ్రామంలోని సుబ్రహ్మణ్యం మెమోరియల్ హై స్కూల్ ప్రాంగణంలో పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.విష్ణు సహస్రనామాల పారాయణంతో ప్రారంభమైన వేడుకలు సుబ్బయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో శుభారంభం అయ్యాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గ్రామ నిర్మాత తనయుడు తోటపల్లి శ్రీనివాస శర్మ హాజరై సుబ్బయ్య సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమం అంతటా సుబ్బయ్యను స్మరిస్తూ, విద్యాబోధ చేసిన గురువులకు పాదాభివందనాలు, సన్మానాలు చేస్తూ భావోద్వేగభరిత వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా శ్రీనివాస శర్మ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అవిశ్రాంతంగా శ్రమించిన యోధుడు సుబ్బయ్య అని పేర్కొన్నారు. గ్రామానికి అవసరమైనదానికంటే అధికంగా వనరులు సమకూర్చి ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. మెరుగైన విద్యావకాశాలు, పరిశ్రమలు, వ్యవసాయ రంగానికి అవసరమైన పరిశోధనా కేంద్రం, పౌల్ట్రీ పరిశ్రమ, ఆధునిక వ్యవసాయ విధానాలు, ఆసుపత్రి, బస్టాండ్, దేవాలయాల స్థాపనతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఆయన చేసిన సేవలు భావితరాలకు చిరస్మరణీయ ఆదర్శమని స్పష్టం చేశారు. తాను అటువంటి మహనీయుని కడుపున జన్మించినందుకు తన జన్మ సార్థకమైందని భావోద్వేగంతో చేసిన ప్రసంగం హాజరైన వారిని కదిలించింది. అనంతరం పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘ సభ్యులు ఒక్కొక్కరుగా సుబ్బయ్య సేవలను గుర్తు చేస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా సుబ్బయ్య పేరుతో వ్యాసరచన పోటీలు నిర్వహించి డిగ్రీ, ఇంటర్మీడియట్, బీఎస్సీ అగ్రికల్చర్, పాలిటెక్నిక్ కళాశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థుల నుంచి పాల్గొన్న ప్రతిభావంతులను బహుమతులు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. అన్ని విద్యాసంస్థల విద్యార్థుల సహకారంతో గ్రామంలో డప్పు వాయిద్యాల నడుమ ర్యాలీ నిర్వహించి వేడుకలకు మరింత శోభ చేకూర్చారు. సుబ్బయ్య పేరుపై కథలు, కథానికలు, కవితలు రచించిన కవులను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ, బుడ్డయ్య, మోహన్ బాబు, బాలకృష్ణయ్య, తిరుమల్ రెడ్డి, కృష్ణ గౌడ్, దేవేందర్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, గాడి సురేందర్, హెూటల్ చంద్రశేఖర్, కాశన్న, సుల్తాన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### గోదావరిఖనిలో పారిశుధ్య
## కార్మికులకు,నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ....



గోదావరిఖని, **ఆకాంక్ష డిసెంబర్ 28:** కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రముఖ టాక్స్ కన్సల్టెంట్ కీ.శే? బ్రహ్మశ్రీ గారోజు రంగాచారి ప్రథమ వర్ధంతి సందర్భంగా గురుభక్తిని చాటుతూ సేవా కార్యక్రమం నిర్వహించారు.గోదావరిఖని లక్ష్మీనగర్ లేబర్ అడ్డా వద్ద పారిశుధ్య కార్మికులు, నిరుపేద కూలీలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని 320 డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సింహరాజుల కోదండరామ్ లయన్ రమాదేవి దంపతులు ప్రారంభించి 320 మందికి దుప్పట్లు అందజేశారు.ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ మాట్లాడుతూ టాక్స్ రంగంలో మెలకువలు నేర్పిన గురువును మరచిపోకుండా, ఆయన జ్ఞాపకార్థం ప్రథమ వర్ధంతి రోజున ఇంత మంచి సేవా కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రముఖ టాక్స్ కన్సల్టెంట్, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని లక్ష్మీనగర్ ప్రెసిడెంట్ లయన్ అనుగం కృష్ణమూర్తి గారు గురువుపట్ల చూపిన కృతజ్ఞత భావం యువతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని, ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు.లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని లక్ష్మీనగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ ఆవునూరి శంకర్, ట్రెజరర్ లయన్ చొక్కారపు వెంకటేశ్వర్లు, చొక్కారపు కాశీనాథం, లయన్ బంక రామస్వామి,లయన్ రాజేందర్, లయన్ నార్ల ప్రసాద్, ఇతర క్లబ్ అధ్యక్షులు మామిడిపల్లి శ్రీధర్, రేణుకుంట చందర్ కుమార్, వడ్లకొండ ఎల్లప్ప, సీనియర్ లయన్ సభ్యులు జేపీ చావ్లా, మల్లిఖార్జున్, గోపాల్ రావు, కోదాటి ప్రవీణ్, సారయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సేవా కార్యక్రమం పట్ల లేబర్ అడ్డా కార్మికులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

### తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్
## అసోసియేషన్ పెద్దపెల్లి శాఖ రివ్వ్యూ...



పాండిచ్చేరి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు పొందిన రవి సుమన్ గారికి ఘన అభినందనలు...

గోదావరిఖని,**ఆకాంక్ష డిసెంబర్ 28:** మార్కండేయ కాలనీలోని తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిన్న సాయంకాలం ఘన కార్యక్రమం జరిగింది. పాండిచ్చేరి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు పొందిన ప్రతిభావంతుడు రవి సుమన్ గారికి అసోసియేషన్ సభ్యులు, ప్రముఖులు, కళాకారులు ఘన అభినందనలు తెలిపారు.తాజాగా రవి సుమన్ గారు పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో మాస్ మీడియా అండ్ కమ్యూనికేషన్ లో జాయిన్ అయిన కొద్ది కాలంలోనే కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ షార్ట్ ఫిలిం కాంటెస్టులో పాల్గొని తీసిన లఘు చిత్రానికి అవార్డు సాధించడం గోదావరిఖని ప్రజలకు గర్వకారణమని అసోసియేషన్ ప్రధానులు తెలిపారు. ఈ ఘన విజయం కళాకారులందరికీ ఆదర్శనీయమని, యువ ప్రతిభలకు ప్రేరణ అని కూడా ప్రత్యేకంగా గుర్తించారు. కార్యక్రమంలో తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపెల్లి శాఖ అధ్యక్షులు కొమ్మ కుమార్ యాదవ్, కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ అమేజింగ్ స్టార్ అశోక్ వేముల, సీనియర్ కళాకారులు దామెర శంకర్, వాసు, కుమార్, లక్ష్మణ్, అంజన్న, దామెర రాజేష్, గాంధీ గిరి వార్తల చైర్మన్ దయానంద్ గాంధీ, కార్మిక నాయకులు సిహెచ్ ఉపేందర్, డైరెక్టర్లు గొట్టే మహేష్, నగునూరి విజయ్, సంపత్ ఊదరి, బి ఎన్ క్రియేషన్ అధినేత బడికిల గణేష్, కళాకారిణి జక్కిని శ్రీలత, మేకల శ్రీకాంత్, డాక్టర్ జెవీ రాజు తదితరులు పాల్గొని ఈ ఘన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా రవి సుమన్ ని కొనియాడుతూ, అభినందనలు తెలిపి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

### అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీతకు
## రామగుండంలో ఘన సన్మానం...




గోదావరిఖని,**ఆకాంక్ష డిసెంబర్ 28:** డిసెంబర్ 12న న్యూఢిల్లీలో జరిగిన అఖిల భారత దళిత్ సమ్మిట్‌లో రామగుండం ప్రాంతానికి చెందిన మాల మహానాడు అధికార ప్రతినిధి శ్రీ కడమండ శ్రీహరి గారికి భారతీయ దళిత సాహిత్య అకాడమీ, న్యూ ఢిల్లీ వారిచే అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు2025 సమర్పించబడింది.ఈ ఘన సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం గోదావరిఖనిలో పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వ్యాల్ల హరీష్ రెడ్డి గారు శ్రీహరి గారిని పూల మాల శాలువలతో ఘనంగా సన్మానించారు. హరీష్ రెడ్డి గారు మాట్లాడుతూ సమాజంలో పేరుకు పోయిన కుల వివక్షను ఎదుర్కొని జాతి అభ్యున్నతికి పాటుపడుతున్న శ్రీహరి గారికి ఈ అవార్డు అందడం ఎంతో సంతోషకరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి, బొబ్బిలి సతీష్, మెరుగు చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మహిళ ఉద్యమకారిణి పరుశ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీ హరి, బోట్ల పోషం, నీలం భిక్షపతి, నడిపల్లి సాయి, ఎండీ.అత్తరుదిన్ రహమాన్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, యువరాజ్ నేత, ఉదయ, శ్రీనివాస్ రావు, బొడ్డుపల్లి రాజు, మోబిన్, కొండ సురేష్, పోయిల రవి, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ పునరుద్ధరణలో గ్రామం ఐక్యత చూపింపు...

### నేగుడ్లనర్వలో స్వామివారి ఆలయం పునరుద్ధరణ కార్యక్రమం ప్రారంభం...



బీజనేపల్లి**ఆకాంక్ష డిసెంబర్ 28:** కాకతీయుల గణపతి దేవుని పరిపాలన కాలంలో ప్రతీ గ్రామంలో నిర్మించిన శివాలయాలలో ఒకటైన నేగుడ్లనర్వ శివాలయం, రజాకర్ ముస్లిం పాలనలో ధ్వంసమయ్యి శిథిలావస్థకు చేరింది. అప్పటి నుండి ఈ పుణ్య స్థలానికి గ్రామస్థుల హృదయాలలో ప్రత్యేక స్థానం ఉండడం వలన, దాన్ని పునరుద్ధరించడానికి గ్రామ యువకులు, పెద్దలు, సర్పంచ్ మరియు మాజీ సర్పంచ్‌లతో కలిసి ముందడుగు వేయడం విశేషం.ఈ పునరుద్ధరణ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బాలస్వామి, ఉపసర్పంచ్ శివుడు, గ్రామ పెద్దలు నరసింహ రావు, వెంకట్ రెడ్డి, మేకల శ్రీశైలం, మేకల లక్ష్మీకాంత్,కోట్ల లింగయ్య, మహేష్ రావు, మేకల అఖిలేష్, కోరుపాల సురేందర్, అతినారపు భీమ్ సాగర్, బిమని రాజు,భీమని రాము, లేట్ల భీమా రావు, లేట్ల మన్యం తదితరులు ముందుండి పునరుద్ధరణ పనులు ప్రారంభించారు.గ్రామపంచాయతీ సిబ్బంది, యువకులు, మహిళలు మరియు ఇతర గ్రామస్థులు కూడా ఈ పవిత్ర కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ప్రతీ ఒక్కరి కృషి, సమన్వయం ఆలయాన్ని పునరుజ్జీవింపజేయడానికి మైలురాయి గా నిలుస్తుందని గ్రామవాసులు పేర్కొన్నారు. గ్రామస్థులు చెప్పిన ప్రకారం, ఈ పునరుద్ధరణకారణంగా ఆలయం పునఃనిర్మాణం అవ్వడమే కాక, గ్రామానికి మత, సాంస్కృతిక, సామూహిక ఐక్యతను మరింత బలోపేతం చేయనున్నది.

# ఎల్ఐసీ నుంచి కొత్త ప్లాన్.. 100 సంవత్సరాల వరకు జీవిత బీమా..!



లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (%టా×జ%)లో రకరకాల పాలసీలు అందుబాటులో ఉన్నాయి. పిల్లల చదువులు, వివాహాలు, ఇతర వాటికి పాలసీలు అందుబాటులో ఉన్నాయి. అయితే సాధారణంగా 60 లేదా 70 ఏళ్ల వరకు కవరేజీ అందించే ప్లాన్స్ ఉండగా,ఇప్పుడు ఏకంగా వందేళ్ల వరకు బీమా కవరేజీ అందించే ప్లాన్స్‌ను తీసుకువచ్చింది..

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (LIC) తన కొత్త ప్లాన్ "బీమా కవచ్"ను ప్రారంభించింది. ఇది వినియోగదారులకు 100 సంవత్సరాల వరకు జీవిత కవరేజీని అందిస్తుంది. ఈ ప్లాన్ ప్రత్యేకంగా వారి కుటుంబానికి బలమైన రక్షణ కోరుకునే వారి కోసం రూపొందించింది. ఈ ప్లాన్ ప్రస్తుతానికి మాత్రమే కాకుండా మీ కుటుంబ భవిష్యత్తుకు కూడా హామీ ఇచ్చే రక్షణను అందిస్తుంది.

**1 / 6**

"బీమా కవచ్" ప్రత్యేక లక్షణం ఏమిటంటే, మీరు వివాహం లేదా పిల్లల జననం వంటి ముఖ్యమైన జీవిత దశలలో మీ బీమా మొత్తాన్ని పెంచుకోవచ్చు. మీరు 'లెవల్ సమ్ అష్యూర్డ్' లేదా 'పెరుగుతున్న సమ్ అష్యూర్డ్' ఎంపికను ఎంచుకోవచ్చు. %టా×జ% ప్రీమియంలు చెల్లించడాన్ని కూడా సులభతరం చేసింది. మీరు ప్రీమియంను ఒకేసారి (సింగిల్ ప్రీమియం) లేదా సాధారణ వాయిదాలలో చెల్లించవచ్చు. అదనపు సౌలభ్యం కోసం మీరు 5, 10 లేదా 15 సంవత్సరాల స్థిర కాలాన్ని కూడా ఎంచుకోవచ్చు. దీర్ఘకాలిక బాధ్యతలను నివారించాలనుకునే వారికి ఇది అనువైనది.

**2 / 6**

చాలా టర్మ్ ప్లాన్‌లు 60 లేదా 70 సంవత్సరాల వరకు



మాత్రమే జీవిత బీమా కవరేజీని అందిస్తాయి. కానీ నుండి వచ్చిన ఈ ప్లాన్ 100 సంవత్సరాల వరకు జీవిత బీమాను అందిస్తుంది. దీని అర్థం మీరు ఎక్కువ కాలం జీవించినా, జీవించకపోయినా, మీ కుటుంబ రక్షణ ఎల్లప్పుడూ బలంగా ఉంటుంది.





**3 / 6**

జీవితంలోని వివిధ దశలలో బాధ్యతలు సహజంగానే పెరుగుతాయి. "బీమా కవచ్"లో 'లైఫ్ స్టేజ్ ఈవెంట్స్' ఫీచర్ ఉంది. ఇది జీవితంలోని ముఖ్యమైన దశలలో మీ బీమా మొత్తాన్ని పెంచడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. ఈ ఫీచర్ క్రమం తప్పకుండా ప్రీమియంలు చెల్లించే 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న కస్టమర్లకు అందుబాటులో ఉంటుంది.

**4 / 6**

ఈ పథకాన్ని 18 నుండి 65 సంవత్సరాల మధ్య వయస్సు గల ఆరోగ్యవంతులైన వ్యక్తులు పొందవచ్చు. వైద్య పరీక్ష అవసరం. అంతేకాకుండా, మీరు ధూమపానం చేయని వారైతే %టా×జ% మీకు ప్రీమియంపై తగ్గింపును కూడా ఇస్తుంది. ఇది తక్కువ ఖర్చుతో ఎక్కువ రక్షణను అందిస్తుంది. పాలసీ 5, 7, 10, 15 సంవత్సరాల ప్రీమియం చెల్లించుకోవచ్చు. 10, 15, 20, 25 ఏళ్లు పాలసీ టర్మ్ ఉంటుంది. పాలసీ చెల్లింపు వ్యవధి (5, 7, 10, 15 ఏళ్ల) ఆధారంగా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. గరిష్ఠ మొత్తంపై ఎలాంటి పరిమితి లేదు.

**5 / 6**

ప్రీమియం టర్మ్ ఆధారంగా చెల్లింపులు ఉంటాయాని గుర్తించుకోండి. ఉదాహరణకు 30 ఏళ్ల వ్యక్తి 20 ఏళ్లకు రూ.2 కోట్ల సమ్ అష్యూర్డ్‌కు పాలసీ కింద ఆప్షన్-1 ఎంచుకున్నట్లయితే ఏటా రూ.19వేలు చెల్లించాలి. మీ వయస్సును బట్టి ప్రీమియం,పాలసీ ఉంటుందని గుర్తించుకోండి. ఈ పాలసీ కోసం ఎల్ఐసీ అధికారులను సంప్రదిస్తే పూర్తి వివరాలు అందిస్తారు. (గమనిక: ఇక్కడ అందించిన సమాచారం మీ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా పెట్టుబడి పెట్టే ముందు నిపుణులను సంప్రదించడం అవసరం.)

# ఈ బ్యాంకులు మూతపడనున్నాయ్.. ప్రభుత్వం సంచలన నిర్ణయం!



కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకోబోతున్నాయి. దేశంలో మరిన్ని బ్యాంకులను విలీనం చేసేందుకు ఆర్బీఐ,కేంద్రం చర్చలు జరుపుతున్నాయి. ఇప్పటికే కొన్ని బ్యాంకులను విలీనం చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరి కొన్ని బ్యాంకులను..దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు ఉనికి సంక్షోభంలో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఒక పెద్ద అడుగు వేయబోతోంది. కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనం గురించి ఆలోచిస్తోందని వర్గాల ద్వారా సమాచారం. కేంద్రం ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో చర్చలు ప్రారంభించింది. మెరుగైన భారతదేశాన్ని నిర్మించాలనే లక్ష్యంతో దేశంలోని బ్యాంకులు విస్తరించాలని యోచిస్తున్నాయి. అందువల్ల ప్రభుత్వం మరోసారి ప్రభుత్వ రంగ బ్యాంకులను చేరుకుంటుంది. గత నెలలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భారతదేశానికి మరిన్ని పెద్ద, ప్రపంచ స్థాయి బ్యాంకులు అవసరమని అన్నారు. తరువాత ప్రభుత్వం ఇప్పటికే బ్యాంకు ఏకీకరణను ప్రారంభించి ఉండవచ్చని ఊహాగానాలు వచ్చాయి.

# మీకు ఒకటి కంటే ఎక్కువ PF అకౌంట్లు ఉన్నాయా? వాటిని విలీనం చేయడం ఎలా?




చాలా మంది ఉద్యోగులకు పీఎఫ్ అకౌంట్ ఉంటుంది. అయితే ఒక కంపెనీ నుంచి ఉద్యోగాన్ని వదిలివేసి కొత్త కంపెనీలో ఉద్యోగం చేస్తున్నప్పుడు అక్కడ కొత్త పీఎఫ్ అకౌంట్ ఉంది. ఇలా ఒక ఉద్యోగికి ఒకటి కంటే ఎక్కువ పీఎఫ్ అకౌంట్ ఉంటే సమస్యలు తలెత్తవచ్చు. మరి వాటిని విలీనం చేయడం ఎలాగో తెలుసుకుందాం.. మీరు ఉద్యోగాలు మారినప్పుడు మీ పాత ఖాతా లేదా ఖూాచీ (ఖఅఅజవతీయిశ్రీ-ాఎఏశీబత్ చీబఎఎవతీ%) వివరాలను మీ కొత్త యజమానితో పంచుకోకపోతే మీకు ఎక్కువగా యూఏఎన్‌లు ఉండే అవకాశం ఉంది. ఇది మీకు చిన్నదిగా అనిపించవచ్చు. కానీ ఇది మీ %ూఖీ% వడ్డీ, పన్ను ప్రణాళిక, ఉపసంహారణలపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతుంది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నిబంధనల ప్రకారం, ఒక ఉద్యోగికి ఒకే %ఖూాచీ% ఉండాలి. మీకు ఒకటి కంటే ఎక్కువ పీఎఫ్ అకౌంట్లు ఉంటే వాటిని విలీనం చేయడం చాలా అవసరం. ఎలాగో తెలుసుకుందాం.

**ఒకటి కంటే ఎక్కువ UANలు ఎందుకు ఉంటాయి?**

ప్రతి ఉద్యోగికి పీఎఫ్ అకౌంట్ ఉంటుంది. అకౌంట్‌కు యూఏఎన్ ఐడీ ఉంటుం. ఒక ఉద్యోగి ఉద్యోగం మారుతున్నప్పుడు తన పాత యూఏఎన్‌ని అందించకపోతే కొత్త యజమాని కొత్త యూఏఎన్‌ని జనరేట్ చేస్తాడు. చాలా సందర్భాలలో మునుపటి యజమాని నిష్క్రమణ తేదీని అప్‌డేట్ చేయకపోవడం, ఆధార్ లేదా పాన్ లింక్ చేయకపోవడం లేదా పేరు, పుట్టిన తేదీలో స్వల్ప తేడాలు కారణంగా కొత్త %ఖూాచీ% ఉత్పత్తి అవుతుంది. ఆధార్, పాన్ వివరాల మధ్య వ్యత్యాసాలు ఉంటే %జూఖీూ% వ్యవస్థ పాత యూఏఎన్‌ని మ్యాప్ చేయడానికి బదులుగా కొత్త ని జారీ చేస్తుంది.

# రూ. 10 వేలు పెట్టుబడితో ఏకంగా రూ. 1 కోటి రాబడి.. ఎలాగంటారా.. తెలిస్తే మీరు కూడా.!



ఇప్పుడున్న పరిస్థితుల బట్టి.. అప్పులు ఎక్కువ అవుతున్నా.. కచ్చితంగా సేవింగ్స్ మాత్రం చేయాల్సి వస్తుంది. చిన్నదైనా.. కొద్ది కొద్దిగా సేవింగ్స్ మొదలు పెట్టాల్సిందే. మరి ఎందులో పెట్టాలి.? స్టాక్స్, ఫండ్స్.. గోల్డ్, సిల్వర్ ఇలా ఆప్షన్స్ చాలానే ఉన్నాయి. వాటిల్లో ఏది బెస్ట్.? స్టాక్ మార్కెట్ అనేది ఎప్పుడూ లాటరీ లాంటిదని అందరూ భావిస్తారు. కానీ అది తప్పు.! మంచి ఫండమెంటల్స్, గ్రోత్, ఆదాయం, లాభాలు ఉన్న బెస్ట్ కంపెనీలలో మనం ఇన్వెస్ట్ చేశామంటే.. కచ్చితంగా అది అధిక రాబడి తెచ్చిపెడుతుంది. ఇలాంటి సందర్భాలు గతంలోనే కాదు.. ఇప్పుడు కూడా ఉన్నాయి. సరిగ్గా అలాంటి ఓ స్టాక్ గురించి మాట్లాడేసుకుందాం. దీని పేరు ఎప్పుడూ స్థాపించబడిన పూరాతన కంపెనీ ఇది. %ఔఖుతీవవ% గ్రూప్‌కు చెందిన ఈ కంపెనీ ప్రస్తుత మార్కెట్ క్యాప్ సుమారుగా రూ. 10 వేల కోట్లు ఉంటుంది. బుక్ వాల్యూ కూడా రూ. 63గా ఉంది. అయితే ఈ సంస్థ షేర్ 2020 వరకు రూ. 1గా ఉంది. ఆ సమయంలో రూ. 10 వేలు ఇందులో పెట్టుబడి పెట్టినట్లయితే.. మీకు సుమారుగా రూ. 10 వేల షేర్స్ వస్తాయి. ఇక ఇప్పుడు ఈ షేర్ వాల్యూ రూ. 966గా ఉంది. అలాగే 2024 ఏప్రిల్‌లో రూ. 2748 ఆల్‌టైం హైకి చేరింది. మన ఆ సమయంలో డబ్బులు మొత్తం బయటకు తీసినా.. రూ. 2.7 కోట్లు.. లేదా ఇప్పుడు తీసినా.. రూ. 96 లక్షలు రాబడి వస్తుంది. ఫిగర్స్ చూసి ఆశ్చర్యపోకండి. ఇది నిజంగా నిజం.! ఈ కంపెనీకి ప్రమోటర్స్ 74.39 శాతం ఉండగా.. ఫారిన్ ఇన్వెస్టర్లు 1.38 శాతం, ఇక ఇండియన్ ఇన్వెస్టర్లు 0.12 శాతంగా ఉన్నారు. అలాగే ఈ సంస్థ పేరెంట్‌గా ఆ తర్వాత ఐపీవోకు వచ్చిన కూడా పెద్ద హిట్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ షేర్ ధర రూ. 3046.7గా ఉంది. కాగా, స్టాక్స్ ఎక్కడో చూశాం కదా.. తక్కువకు దొరుకుతున్నాయి అని పేలవమైన వాటిల్లో పెట్టకూడదు. ఓ సంస్థ గ్రోత్, ఆదాయం, లాభాలు, అప్పులు, మార్కెట్ క్యాప్, ఆర్డర్స్ లాంటివి క్షుణ్ణంగా పరిశీలించి..

# గోల్డ్, సిల్వర్ కాదు.. రికార్డులు బ్రేక్ చేస్తున్న మరో మెటల్ ఇదే.. వారి పంట పండింది!



బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్న క్రమంలో మరో అత్యంత విలువైన లోహం తాను పోటీలో ఉన్నానంటు ముందుకు వచ్చింది. తాను ఏ మాత్రం తక్కువ కాదంటూ ధరల పెరుగుదలలో రికార్డులు తిరగరాస్తోంది. ఆ లోహమే ప్లాటినం. ఏకంగా 173 శాతం పెరుగుదలను నమోదు చేసింది. గత కొంత కాలంగా బంగారం, వెండి ధరలు అడ్డూ అదుపు లేకుండా భారీగా పెరిగిపోతున్న విషయం తెలిసిందే. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈ లోహాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. అయితే, వీటికి పోటీగా మరో అత్యంత విలువైన లోహం కూడా ఎంట్రీ ఇచ్చింది. అదే ప్లాటినమ్. భారతదేశంలో ఈ ఏడాది ప్లాటినం ధర ఏకంగా 173 శాతం పెరిగిపోవడం గమనార్హం. అయినప్పటికీ, బంగారం, వెండి కంటే కూడా ప్లాటినం ధర తక్కువగానే ఉందని చెప్పవచ్చు. పది గ్రాముల ప్లాటినం ధర రూ. 70,000 కంటే తక్కువగానే ఉంది. అయితే, ఈ ఏడాది 173 శాతం ప్లాటినం ధర పెరగడంతో ఇన్వెస్టర్లకు మంచి లాభాలను తెచ్చి పెట్టింది.

**గోల్డ్, సిల్వర్‌ను వెనక్కి నెట్టిన ప్లాటినం**

డిసెంబర్ 27న 10 గ్రాముల ప్లాటినం ధర రూ. 4,320 నుంచి 68,950కి పెరగ్గా.. 100 గ్రాముల ప్లాటినం రేట్ ఏకంగా 43,200 నుంచి రూ. 6,89,500కు పెరిగింది. ప్రస్తుతం చెన్నై, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్ లాంటి నగరాల్లో 10 గ్రాముల ప్లాటినం ధర రూ. 68,950గా ఉంది. బంగారం, వెండి లాగానే ప్లాటినం ధర కూడా రికార్డు హైకి చేరుకోవడం గమనార్హం. అయినప్పటికీ బంగారం, వెండి కొనుగోళ్ల కంటే ప్లాటినం కొనుగోళ్లు ఎక్కువగా ఉన్నాయి. డిసెంబర్ 2025లో బంగారం 24 కారట్ 10 గ్రాముల బంగారం ధర 8.24 శాతం పెరగ్గా, వెండి 33.51 శాతం పెరిగింది. అదే సమయంలో ప్లాటినం మాత్రం ఏకంగా 41.5 శాతం పెరుగుదలను నమోదు చేయడం గమనార్హం. గత సంవత్సరం డిసెంబర్ 28, 2024 నాడు ప్లాటినం 10 గ్రాముల ధర రూ. 25,250 ఉంది. ఆ తర్వాత ప్రస్తుతం ఊహించని విధంగా 173.06 శాతం పెరగడం సంచలనంగా మారింది.


**ప్లాటినం ఇన్వెస్టర్ల పంట పండింది**

ఈ క్రమంలో బంగారం, వెండి లోహాలపై ఇన్వెస్ట్ చేసిన వారి కంటే ప్లాటినంపై పెట్టుబడి పెట్టుకున్నవారు అత్యధికంగా లాభపడ్డారు. 2024లో ప్లాటినంపై రూ. 50,000 పెట్టుబడిన వారికి 2024 డిసెంబర్‌లో 173.07 శాతం లాభం పొందారు. అంటే పెట్టిన రూ. 50,000లకు డిసెంబర్ 27, 2025 నాటికి వారు రూ. 1,36,500 లాభంగా ఆర్జించారు.

**ప్లాటినం ధరలు పెరగడానికి కారణం?**

ట్రేడింగ్ ఎకనామిక్స్ డేటా ప్రకారం ప్లాటినం ఫ్యూచర్స్ %వి%2,400కు పెరిగి సరికొత్త రికార్డులను సృష్టించింది. డిమాండ్ ఎక్కువ కావడం.. సరఫరా తగ్గిపోవడంతో ధరలు పెరిగిపోవడానికి కారణం. దీంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల మధ్య పెరిగిపోయిన ఉద్రిక్తతలు, అమెరికా ఆంక్షలు, వెనిజుల ఆయిల్ షిప్‌మెంట్స్, నైజీరియాలో ఇస్లామిక్ స్టేట్ టార్గెట్‌గా మిలిటరీ దాడులు, రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం లాంటి చాలా అంశాలు ప్లాటినం ధరలు పెరగడానికి కారణమవుతున్నాయి. ఈయూ, చైనా ఇండస్ట్రీల నుంచి ప్లాటినం డిమాండ్ స్థిరంగా పెరుగుతుండటం కూడా మరో కారణం. రానున్న కాలంలో కూడా ప్లాటినం ధరలు పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ప్రపంచంలోనే అతి చిన్న రైలు.. ముచ్చటగా 3 బోగీలు, 300మంది ప్యాసింజర్లతో జర్నీ..




భారతీయ రైల్వేల్లో ఎన్నో విశేషాలున్నాయి. కొచ్చిన్ హార్బర్ టెర్మినస్ నుండి ఎర్నాకులం జంక్షన్ వరకు నడిచే 3 బోగీల డెము రైలు దేశంలోనే అతి చిన్న ప్యాసింజర్ రైలుగా ప్రసిద్ధి. అందమైన మార్గంలో నడిచే ఈ రైలుకు ప్రయాణికులు తగ్గడంతో సేవలు ఆగిపోతాయేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇది ఇండియన్ రైల్వేల ప్రత్యేకతల్లో ఒకటి. మన భారతీయ రైల్వేలు అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన, అందుబాటులో ఉండే మెరుగైన ప్రయాణ సదుపాయం. ఇకపోతే, మన ఇండియన్ రైల్వేలో ఎన్నో వింతలు, విశేషాలు వెలుగు చూస్తుంటాయి. అత్యంత వేగంగా వెళ్లే రైళ్లతో పాటు.. అతి నెమ్మదిగా ప్రయాణించే రైళ్లు కూడా ఉన్నాయి. అతి చిన్నరైల్వే స్టేషన్లు, అతి పెద్దవి, అత్యధిక ప్రయాణీకులతో ఎప్పుడూ రద్దీగా ఉండే స్టేషన్లు కూడా ఉన్నాయి. అంతేకాదు.. రైల్వే ప్రయాణం అంటే సౌలభ్యం మాత్రమే కాదు.. అద్భుతమైన అనుభూతి, అందమైన ప్రకృతి అందాలను పరిచయం చేస్తుంది. ఇలాంటి ఎన్నో ఆసక్తికర విషయాలు మన భారతీయ రైల్వే సొంతం.. ఇంతకీ అసలు విషయం ఏంటంటే మన భారతీయ రైల్వేలో అతి రైలు కూడా ఒకటి ఉంది. ఇది ఎంత చిన్నది అంటే.. ఇందులో కేవలం 3 బోగీలు మాత్రమే ఉంటాయి. ఈ బుల్లి ట్రైన్ మన దేశంలోనే అతి చిన్న ప్యాసింజర్ రైలుగా ప్రసిద్ధి. అదే కొచ్చిన్ హార్బర్ టెర్మినస్ నుంచి ఎర్నాకులం జంక్షన్ వరకు ప్రయాణించే మూడు బోగీల డెము రైలు. ఇది మన దేశంలోని అన్ని రైళ్లలో కెల్లా అతి చిన్నది. ఆకు పచ్చని రంగులో చూడముచ్చటగా ఉండే ఈ డెము రైలులో మూడు బోగీలలో 300 మంది ప్రయాణికులు కూర్చునే సీట్లు ఉన్నాయి. ఈ రైలు మార్గం చాలా అందంగా ఉంటుంది. ఈ రైలు రోజుకు రెండుసార్లు ఉదయం, సాయంత్రం నడుస్తుంది. స్థానికులు దీనిని చూసి ఎంతగానో ఆనందిస్తారు. ఈ రైలు ఒకే స్టాప్‌తో 40 నిమిషాల్లో 9 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. కానీ, ఎక్కేవాళ్లే లేకుండా పోయారు. ప్రయాణికులు లేకపోవడంతో ఈ రైలు సేవలను ఇంతటితో ముగిస్తారేమోననే సందేహం ప్రజల్లో వినిపిస్తోంది.

# CEO సార్.. మీరు చాలా గ్రేట్ సార్.. ! కంపెనీ అమ్మేసి ఒక్కో ఉద్యోగికి రూ. 4కోట్లు ఇస్తున్న బాస్..

ఇప్పుడు చాలా కంపెనీల్లోనూ శాంటా క్లాజ్ గిఫ్ట్ కల్చర్ కొనసాగిస్తున్నారు. ఉద్యోగులు ఒకరి ఒకరు బహుమతులు అందజేసుకునే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో ఎవరు ఎవరికి ఎలాంటి గిఫ్ట్ ఇస్తారో ఎవరికీ తెలియదు..! ఇందులో భాగంగా ఈసారి తమకు ఏ బహుమతి వస్తుందో తెలుసుకోవాలని ఓ కంపెనీ ఉద్యోగులు కూడా క్రిస్మస్ నాడు శాంటా క్లాజ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అంతలోనే వారికి తమ కంపెనీ వారికి కలలో కూడా ఊహించని బహుమతి ఇచ్చింది. 540 మంది ఉద్యోగులకు ఏకంగా రూ. 2,100 కోట్ల బోనస్ ఇచ్చింది. క్రిస్మస్ పండగ సందర్భంగా ఒక సూపర్ గేమ్ ఉంటుంది.. అది సీక్రెట్ గిఫ్ట్..క్రిస్మస్ నాడు శాంటా క్లాజ్ తనకు ఇష్టమైన పిల్లలందరికీ బహుమతులు అందిస్తూ ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తాడు. అందుకే ఈ శాంటా అంటే పిల్లలకే కాదు.. పెద్దలకు కూడా ఎంతో ఇష్టం. ఇప్పుడు చాలా కంపెనీల్లోనూ శాంటా క్లాజ్ గిఫ్ట్ కల్చర్ కొనసాగిస్తున్నారు. ఉద్యోగులు ఒకరి ఒకరు బహుమతులు అందజేసుకునే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో ఎవరు ఎవరికి ఎలాంటి గిఫ్ట్ ఇస్తారో ఎవరికీ తెలియదు..! ఇందులో భాగంగా ఈసారి తమకు ఏ బహుమతి వస్తుందో తెలుసుకోవాలని ఓ కంపెనీ ఉద్యోగులు కూడా క్రిస్మస్ నాడు శాంటా క్లాజ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అంతలోనే వారికి తమ కంపెనీ వారికి కలలో కూడా ఊహించని బహుమతి ఇచ్చింది. 540 మంది ఉద్యోగులకు ఏకంగా రూ. 2,100 కోట్ల బోనస్ ఇచ్చింది. ఈ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. సోషల్ మీడియాలో ప్రజలు అతన్ని నిజ జీవిత శాంటా అని పిలుస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే

**కంపెనీ అమ్మేసి ఉద్యోగులకు బోనస్..**

అమెరికాలోని లూసియానాకు చెందిన ఒక వ్యాపారవేత్త హృదయాన్ని కదిలించే పని చేసాడు. దాని వల్ల అతనికి సోషల్ మీడియాలో రియల్ లైఫ్ శాంటా అనే బిరుదు వచ్చింది. గ్రాహం వాకర్ తన ఫ్యామిలీ నడిపిస్తున్న తయారీ ఫైబర్‌బాండ్‌ను కంపెనీ అమ్మకానికి పెట్టారు. తన తండ్రి స్థాపించిన కంపెనీని ఇటీవల 1.7 బిలియన్ డాలర్లకు అమ్మేశారు. అయితే, కంపెనీ అమ్మేందుకు ముందే కొనుగోలుదారు అయిన ఈటన్ కంపెనీకి ఓ కండీషన్ పెట్టారు సీఈఓ గ్రాహమ్ వాకర్. కొనుగోలు డీల్‌లో 15 శాతం వాటా అంటే దాదాపు రూ. 2 వేల కోట్లను గత కొన్నేళ్లుగా ఈ కంపెనీలోనే పని చేస్తున్న 540 మంది ఉద్యోగుల కోసం కేటాయించాలని స్పష్టంగా చెప్పారు.

**రూ.2,100 కోట్ల బోనస్:**

నివేదికల ప్రకారం, కంపెనీ మొత్తం అమ్మకం ద్వారా వచ్చిన




ఆదాయంలో 15శాతం. దాదాపు %వి%240 మిలియన్లు అంటే సుమారు రూ.2,157 కోట్లు 540 మంది ఉద్యోగులకు షేర్ చేశారు. దీని అర్థం ప్రతి ఉద్యోగికి సగటున సుమారు %వి%443,000 అంటే సుమారు 3.7 కోట్లు బోనస్ లభిస్తుంది. ఈ చెల్లింపు మొత్తం ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తారు. అయితే ఉద్యోగులు ఈ కాలం వరకు కంపెనీలోనే ఉండాల్సి ఉంటుంది.

**ఇటువంటి ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశం ఏమిటి..?:**

ఉద్యోగుల నిజాయితీ వల్లే ఈ నిర్ణయం తీసుకున్నామని గ్రాహం వాకర్ వివరించారు. కష్ట సమయాల్లో కూడా చాలా మంది ఉద్యోగులు కంపెనీతోనే ఉన్నారని, వారి విధేయతను గౌరవించాలని తాను కోరుకుంటున్నానని అన్నారు. జూన్‌లో బోనస్ చెల్లింపులు ప్రారంభమయ్యాయి. ప్రారంభంలో చాలా మంది ఉద్యోగులు అనిశ్చితంగా ఉన్నారు. కొందరు మొదట్లో దీన్ని జోక్ అని భావించగా, మరికొందరు భావోద్వేగానికి గురై ఏడ్చారని చెప్పాడు.

**ఉద్యోగుల జీవితాల్లో మార్పు:**

చాలా మంది ఉద్యోగులు ఈ డబ్బును తమ కలలను నెరవేర్చుకోవడానికి ఉపయోగించారు. కొందరు గృహ రుణాలు చెల్లించారు. మరికొందరు అప్పులు తీర్చారు. మరికొందరు తమ పిల్లల చదువుల కోసం ఉపయోగించారు. 1995 నుండి కంపెనీలో పనిచేస్తున్న ఒక మహిళా ఉద్యోగి, తన సొంత బోటిక్ తెరవాలనే తన కలను నెరవేర్చుకోవడానికి ఈ డబ్బును ఉపయోగించారు. మరికొందరు ఆ డబ్బును ఇతర ముఖ్యమైన అవసరాలకు ఉపయోగించారు.

**ఇలాంటి నిర్ణయం అతి ముఖ్యమైనది..?:**

సాధారణంగా, ఒక కంపెనీని అమ్మేసినప్పుడు వాటాదారులు బోనస్‌లను అందుకుంటారు. కానీ ఈ సందర్భంలో ఉద్యోగులు కంపెనీలో వాటాలను కలిగి లేనప్పటికీ, ఈ ప్రయోజనాన్ని పొందారు. అందుకే కంపెనీ యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయంతో నిజమైన నాయకత్వం, మానవత్వం కలిగిన వారిగా ప్రశంసలు పొందుతున్నారు. ఈ వార్త తెలిసిన నెటిజన్లు సైతం పెద్ద సంఖ్యలో స్పందించారు. చాలా మంది సదరు కంపెనీ ఓనర్‌ని అసలైన హీరోగా అభివర్ణిస్తున్నారు. ఇటువంటి చర్యలు మానవత్వంపై విశ్వాసాన్ని పెంచుతాయని అంటున్నారు. మరొకరు స్పందిస్తూ.. ఇది నిజమైన పెట్టుబడిదారీ విధానం.. తన ఉద్యోగులందరినీ ఒక కుటుంబంగా భావించే బాస్ అంటూ కొనియాడారు.

# సెక్రటరీ చేతిలో మోసపోయిన బాలీవుడ్ స్టార్ హీరోయిన్



ప్రముఖ బాలీవుడ్ నటి మాజీ సెక్రటరీ వేదికా శెట్టిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ బిల్లులను తయారు చేసినందుకు ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రముఖ బాలీవుడ్ నటి మాజీ సెక్రటరీ వేదికా శెట్టిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ బిల్లులను తయారు చేసినందుకు ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మే 2022 నుంచి ఆగస్ట్ 2024 మధ్య వేదికా శెట్టి రూ.76 లక్షలు విలువ గల నకిలీ బిల్స్ ను తయారు చేసి, ఆ బిల్స్ పై ఆలియా భట్ సంతకాలు తీసుకుని వాటిని తన క్లోజ్ ఫ్రెండ్స్ అకౌంట్స్ లోకి ట్రాన్స్‌ఫర్ చేశారు వేదికా శెట్టి. ఈ రేండేళ్లలో వేదికా శెట్టి అక్షరాలా రూ.76 లక్షలను దుర్వినియోగం చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. అయితే ఈ విషయంపై ఆలియా భట్ టీమ్ ఈ ఏడాది మొదట్లో కేసు నమోదు చేయగా, కేసు ఫిర్యాదైన తర్వాత నుంచి గత కొన్ని నెలలుగా ఆమె పరారీలో ఉన్నారు. మొత్తానికి పోలీసులు 5 నెలల పాటూ వెతికి వేదికా శెట్టిని బెంగుళూరులో అరెస్ట్ చేసి స్థానిక కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో హాజరుపరిచాక అటు పిమ్మట వేదికా శెట్టి పోలీసులు జులై 10 వరకు కస్టడీకి తరలించారు. ప్రస్తుతం ఈ విషయంలో దర్యాప్తు కొనసాగుతంది. వేదికతో పాటూ ఈ కేసులో ఇన్వాల్వ్ అయిన ఇతర వ్యక్తులపై కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే వేదికా శెట్టి చేసిన మోసం బయటికొచ్చాక ఆలియా తల్లి సోనీ రజ్దాన్ పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఆలియా భట్ కెరీర్ విషయానికొస్తే ప్రస్తుతం ఆమె ఆల్ఫా మూవీ షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా డిసెంబర్ 25, 2025న క్రిస్మస్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాలో ఆలియాతో పాటూ శార్వరి వాఘ్ కూడా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇది కాకుండా లవ్ వార్ మూవీలో కూడా ఆలియా నటిస్తున్నారు. వీటితో పాటూ మరికొన్ని సినిమాల కోసం కథలు వింటూ ఆలియా బిజీగా ఉన్నారు.

# మళ్లీ విలన్‌గా మారుతున్న యంగ్ హీరో!



అభిమానుల సపోర్ట్‌తో తమిళ సినిమా మందాడిలో విలన్‌గా పరిచయం అవుతున్నానని, ఇదే తన తొలి తమిళ సినిమా అని వెల్లడించాడు. విభిన్నమైన కథలని ఎంచుకుంటూ వరుస విజయాల్ని తన ఖాతాలో వేసుకుంటున్నాడు యంగ్ హీరో సుహాస్. కథాబలమున్న సినిమాలతో నటుడిగా ప్రశంసలతో పాటు వరుస సక్సెస్‌లని సొంతం చేసుకుంటూ యంగ్ హీరోల రేసులో తనదైన పంథాలో దూసుకుపోతున్నాడు. షార్ట్ ఫిలింస్‌తో కెరీర్ ప్రారంభించి క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హీరో ఫ్రెండ్ పాత్రలతో ఆకట్టుకుంటూ వచ్చిన సుహాస్ %-%కలర్ ఫోటోతో హీరోగా అరంగేట్రం చేయడం తెలిసిందే. కెరీర్ ప్రారంభం నుంచి కథాబలమున్న సినిమాలని ఎంచుకుంటూ హీరోగా తన ప్రత్యేకతని చాటుకుంటున్నాడు. రీసెంట్‌గా కీర్తిసురేష్‌తో కలిసి ఉప్పుకప్పురంబు సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సుహాస్ త్వరలో 'ఓ భామ అయ్యో రామ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రాము గోదాల దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ సినిమా జూలై 11న థియేటర్లలోకి రాబోతోంది. దీనితో పాటు మరో రెండు సినిమాలు కేబుల్ రెడ్డి, ఆనందరావు అడ్వెంచర్స్‌లలో నటిస్తున్నాడు. ఇదిలా ఉంటే సుహాస్ మరో సారి విలన్‌గా కనిపించడానికి రెడీ అయిపోయాడు. గతంలో హిట్2లో సైకో విలన్‌గా నటించి ఆశ్చర్యపరిచిన సుహాస్ మరోసారి విలన్ అవతారం ఎత్తబోతున్నాడు. అది కూడా ఓ కమెడియన్ మూవీ కోసం. వివరాల్లోకి వెళితే.. విడుదలై సినిమాతో హీరోగా మారిన తమిళ కమెడియన్ సూరి హీరోగా మందాడి పేరుతో ఓ తమిళ మూవీ రూపొందుతోంది. ఇందులో సుహాస్ విలన్‌గా కనిపించబోతున్నాడు. ఈ విషయాన్ని ఇటీవల జరిగిన 'ఓ భామ అయ్యో రామ 'ప్రీ రిలీజ్ ఈవెంట్లో సుహాస్ వెల్లడించాడు.అభిమానుల సపోర్ట్‌తో తమిళ సినిమా 'మందాడి'లో విలన్‌గా పరిచయం అవుతున్నానని, ఇదే తన తొలి తమిళ సినిమా అని వెల్లడించాడు. అంతే కాకుండా ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్న హీరోయిన్ మాళవిక తన స్నేహితుల క్రష్ అని తెలపడం విశేషం. ఇటీవల మందాడి ఫస్ట్ లుక్‌ని విడుదల చేయడం దానికి ప్రేక్షకుల నుంచి భారీ స్థాయిలో ఆదరణ లభించడం తెలిసిందే. హిట్ 2లో సైకో విలన్‌గా షాకింగ్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టిన సుహాస్ తమిళ మూవీ మందాడిలోనూ అదే తరహాలో ఆకట్టుకుని శభాష్ అనిపించుకుంటాడేమో వేచి చూడాల్సిందే.


# వర్షాలుంటే అలా..లేకపోతే ఇలా!



పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'హరిహరవీరమల్లు' రిలీజ్ కు రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. జులై 24న గ్రాండ్ గా రిలీజ్ అవుతుంది. ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం పనులు కూడా మొదలయ్యాయి. పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'హరిహరవీరమల్లు' రిలీజ్ కు రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. జులై 24న గ్రాండ్ గా రిలీజ్ అవుతుంది. ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం పనులు కూడా మొదలయ్యాయి. వీరమల్లును వీలైనంతగా జనాలకు ఎక్కించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ ఎక్కడ నిర్వహిస్తారు? అన్నది ఇంత వరకూ క్లారిటీ లేదు తొలిసారి రిలీజ్ తేదీ ప్రకటించిన నేపథ్యంలో తిరుపతిలో నిర్వహించాలని సన్నాహాలు చేసారు. అధికారికంగా ప్రకటన కూడా చేసారు. కానీ వాయిదా పడటంతో మళ్లీ ఆ చర్చ జరగలేదు. తాజాగా మళ్లీ రిలీజ్ తేదీ ప్రకటించిన నేపథ్యంలో ప్రీరిలీజ్ వెన్యూ ఎక్కడ? అన్న చర్చమొదలైంది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత రెండుప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. విజయవాడ లేదా? తిరుపతిలో నిర్వహించాలనుకుంటున్నారట. ఈ విషయాన్ని చిత్ర నిర్మాత ఏ. ఎం. రత్నం తెలిపారు. విజయవాడ వేదిక అవ్వాలంటే ఆరోజు వర్షాలు పడాలి. అప్పుడే ఇన్ డోర్ వేదికగా విజయవాడ అవుతుందన్నారు. వర్షాలు లేకపోతే మాత్రం తిరుపతిలోనే ప్రీ రిలీజ్ నిర్వహిస్తామన్నారు. దీంతో ప్రీ రిలీజ్ వెన్యూ ఎక్కడ అన్నది నాలుగు రోజుల ముందు అధికారికంగా వెల్లడిస్తామన్నారు. అంటే నాలుగు రోజుల ముందు ఏపీలో వాతావరణాన్ని బట్టి వేదికగా ఎక్కడ అన్నది డిసైడ్ చేస్తారు. ఈవెంట్ కు మాత్రం పవన్ కళ్యాణ్ తప్పక హాజరవుతారు. ఇంత వరకూ పవన్ కళ్యాణ్ ఏ ప్రచార కార్యక్రమానికి హాజరు కాని సంగతి తెలిసిందే. ప్రచారానికి సంబంధించిన వ్యవహారమంతా నిర్మాతలు...హీరోయిన్లు భుజాన వేసుకుని మోస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ కు మాత్రం పీకే తప్పక హాజరవుతారు. పవన్ కెరీర్ లో ఇదే తొలి పాన్ ఇండియా సినిమా అన్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా రిలీజ్ కంటే ముందే పవన్ రాజకీయాల కారణంగా పాన్ ఇండియాలో ఫేమస్ అయిన సంగతి తెలిసిందే.

# బ్యాడాస్ ఫస్ట్ లుక్..
# సిద్ధు బాయ్ ఈసారి మరింత క్రేజీగా..

జో డీ
వం ళ్లీ




స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బ్యాడాస్ అనే టైటిల్ ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ మాత్రం ఓ రేంజ్‌లో వైరల్ అవుతోంది. టాలీవుడ్‌లో కంటెంట్‌ను బలంగా నమ్మే నిర్మాణ సంస్థల్లో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒకటి. వరుస విజయాలతో దూసుకెళ్తున్న ఈ బ్యానర్ ఇప్పుడు మరో యంగ్ అండ్ ఎనర్జిటిక్ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బ్యాడాస్ అనే టైటిల్ ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ మాత్రం ఓ రేంజ్‌లో వైరల్ అవుతోంది. **'If middle finger was a man** అనే క్యాప్షన్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో సిద్ధు సిగరెట్ వెలిగించుకుంటూ కనిపించారు. చుట్టూ మీడియా కెమెరాలు, అటిట్యూడ్‌తో ఆయన లుక్ అంతా అటెన్షన్‌ను దక్కించుకుంది. టైటిల్ డిజైన్, క్యాప్షన్ ప్రెజెంటేషన్ చూస్తుంటే ఇది సాధారణ కథ కాదనే స్పష్టమవుతోంది. టైటిల్ బోల్డ్ గా ఉండటమే కాకుండా, సినిమా సబ్జెక్ట్ కూడా స్ట్రాంగ్ గా ఉంటుందని సినీ జనాలు అంటున్నారు.ఈ సినిమాకు రవికాంత్ పేరెపు దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన 'కృష్ణ అండ్ హిజ్ లీల'తో సిద్ధు జొన్నలగడ్డ బ్లాక్‌బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే కలవడంతో అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ సినిమాలో పర్సనాలిటీ మీద పంచ్‌లు పడితే.. ఈసారి హై వోల్టేజ్ రేంజ్ లో ఉంటుందనే భావన క్రియేట్ అవుతోంది. ఈ సినిమాకి కథను సిద్ధు, రవికాంత్ ఇద్దరూ కలిసి రాసినట్టు సమాచారం. కథ, కథనాల్లోనే కాదు.. ప్రెజెంటేషన్‌లోనూ వినూత్నంగా ఉండే ప్రయత్నం చేస్తున్నారని టీమ్ చెబుతోంది. బడా నిర్మాణ సంస్థలు సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం 2026లో విడుదల కానుంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ సినిమా భారీ స్థాయిలో తెరకెక్కనుంది. సిద్ధు జొన్నలగడ్డ గతంలో డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ సినిమాలతో మంచి సక్సెస్ అందుకున్నారు. ఆ తరువాత వచ్చిన జాక్ మాత్రం ఆశించిన రిజల్ట్ ఇవ్వలేదు. ఇప్పుడు 'బ్యాడాస్'తో తన మార్క్‌ని మళ్లీ ప్రూవ్ చేసుకోవాలని సిద్ధు చూస్తున్నారు. టిల్లు ఫ్రాంచైజీ తరువాత వస్తున్న మూడో సినిమా కావడం, మాస్ స్టైలిష్ లుక్‌తో రాబోవడం విశేషం. మొత్తంగా, 'బ్యాడాస్' మొదటి లుక్ తోనే బజ్‌ను పెంచేలా చేసింది. పోస్టర్‌లో చూపించిన కాన్సెప్ట్, టైటిల్, డిజైన్ అన్ని గట్స్ ఉన్నవిగా కనిపిస్తున్నాయి. ఇకపై ఒక్కో అప్డేట్‌తో సినిమా ప్రమోషన్ రేంజ్ పెరిగే అవకాశం ఉందనే చెప్పాలి.

# భాగ్య శ్రీ అందుకు వెయిటింగ్..?



కింగ్ డం మాత్రమే కాదు రామ్ సినిమాతో కూడా భాగ్య శ్రీ యూత్ ఆడియన్స్ కి మరింత దగ్గర కానుంది. మిస్టర్ బచ్చన్ తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన భాగ్య శ్రీ బోర్స్ ఆ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా వరుస అవకాశాలు అందుకుంది. విజయ్ కింగ్ డం తో పాటు రామ్ తో ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో నటిస్తున్న భాగ్య శ్రీ ఈ రెండు సినిమాలతో తెలుగులో పాపులారిటీ సంపాదించాలని చూస్తుంది. విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా ఈ నెల చివరన రిలీజ్ అవుతుంది. ఈ సినిమా పై అమ్మడు చాలా హోప్స్ పెట్టుకుంది. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో తెరకెక్కిన కింగ్ డమ్ సినిమాలో భాగ్య శ్రీ రోల్ కూడా ఇంప్రెస్ చేస్తుందని అంటున్నారు. సినిమాలో ఆమె విజయ్ గర్ల్ ఫ్రెండ్ గా కనిపిస్తుంది. ఇప్పటికే సినిమా నుంచి వచ్చిన హృదయం లోపల సాంగ్ సూపర్ హిట్ అయ్యింది. అంతేకాదు విజయ్ తో భాగ్య శ్రీ లిప్ లాక్ కూడా సూపర్ హిట్ అయ్యింది. భాగ్య శ్రీ తెలుగులో చేసిన తొలి సినిమా మిస్టర్ బచ్చన్ నిరాశపరచింది. ఆ సినిమా ఫ్లాపైనా అమ్మడికి అవకాశాలు వెల్లువలా వచ్చాయి. ఐతే టాలీవుడ్ లో తొలి హిట్ కోసం ఎంతో ఆసక్తిగా ఉంది భాగ్య శ్రీ. అది విజయ్ కింగ్ డమ్ తోనే సాధించాలని చూస్తుంది. కింగ్ డమ్ ప్రమోషనల్ కంటెంట్ చూస్తే తప్పకుండా హిట్టు పడేలా ఉంది. ఐతే ఈ సినిమాతో నిజంగానే హిట్టు పడితే భాగ్య శ్రీ రేంజ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంది. కింగ్ డం మాత్రమే కాదు రామ్ సినిమాతో కూడా భాగ్య శ్రీ యూత్ ఆడియన్స్ కి మరింత దగ్గర కానుంది. ఈ రెండు సినిమాలు అనుకున్న రేంజ్ సక్సెస్ పడితే భాగ్యానికి ఇక తిరుగు ఉండదని చెప్పొచ్చు. భాగ్య శ్రీ మాత్రం ఈ సినిమాల మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. సినిమాల్లో యాక్టింగ్ తో పాటు గ్లామర్ విషయంలో కూడా వెనక్కి తగ్గని భాగ్య శ్రీ కింగ్ డమ్, ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాల్లో గ్లామర్ షోతో కూడా అలరిస్తుందని తెలుస్తుంది. హిట్టు పడకపోతేనే అమ్మడు ఈ రేంజ్ ఫాం కొనసాగిస్తుంటే ఇక సూపర్ హిట్ పడితే మాత్రం భాగ్య శ్రీ పంట పడినట్టే అని చెప్పొచ్చు.

ఈ రెండు సినిమాల మేకర్స్ మాత్రం వారి సినిమాల ఫలితాల మీద చాలా నమ్మకంగా ఉన్నారు. సినిమాను థియేటర్ లో చూసే ఆడియన్స్ సంఖ్య రోజు రోజుకి తగ్గుతుంది. అందుకే సినిమాను ప్రేక్షకులకు చేరవేసేందుకు మేకర్స్ బీభత్సమైన ప్రమోషనల్ యాక్టివిటీస్ ప్లాన్ చేస్తున్నారు. ఈమధ్య వచ్చిన కుబేర తో కాస్త థియేటర్లు సందడిగా కనిపించాయి. మళ్లీ లాస్ట్ వీక్ సినిమాలేవి మెప్పించలేదు. మళ్లీ థియేటర్లు కళకళలాడాలంటే హిట్టు బొమ్మ పడాలి. ఈ నెల 24న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు వస్తుంది. పవర్ స్టార్ ఫ్యాన్స్ అంతా కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వీరమల్లు సినిమాపై ట్రైలర్ ఇంకాస్త అంచనాలు పెంచింది. క్రిష్ మొదలు పెట్టిన ఈ సినిమాను జ్యోతి కృష్ణ పూర్తి చేశాడు. సినిమా ట్రైలర్ ముందు వరకు పెద్దగా బజ్ లేదు కానీ ట్రైలర్ రిలీజ్ తర్వాత సినిమా పై క్రేజ్ ఏర్పడింది. ఈ సినిమాతో పవర్ స్టార్ ఫ్యాన్స్ హంగామా థియేటర్ల దగ్గర ఒక రేంజ్ లో ఉండబోతుందని చెప్పొచ్చు. ఇక ఈ సినిమా తర్వాత ఈ నెల చివరి రోజున అంటే జూలై 31న విజయ్ దేవరకొండ కింగ్ డం వస్తుంది. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో తెరకెక్కిన కింగ్ డమ్ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కూడా సినిమాపై భారీ హైప్ తెచ్చింది. ఈ సినిమా తప్పకుండా విజయ్ కి హిట్ ఇచ్చేలా ఉంది. సో ఈ సినిమా కూడా థియేటర్ల దగ్గర ఆడియన్స్ సందడి కనిపించేలా ఉంది. ఈ రెండు సినిమాల మేకర్స్ మాత్రం వారి సినిమాల ఫలితాల మీద చాలా నమ్మకంగా ఉన్నారు.

# షాలిని కంబ్యాక్ ఎప్పుడు..?




ఇక్కడ డైరెక్టర్స్ తో రెగ్యులర్ టచ్ లో ఉంటుందని టాక్. పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు సినిమాలు చేస్తున్న హంగామా తెలిసిందే. అర్జున్ రెడ్డి సినిమాతో సక్సెస్ కొట్టిన విజయ్ దేవరకొండ మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. ఐతే ఆ సినిమాలో హీరోయిన్ గా నటించిన షాలిని పాండే మాత్రం కెరీర్ లో సక్సెస్ అవ్వలేకపోయింది. షాలిని తెలుగులో కొన్ని సినిమాలు చేసినా ఆమెకు అంతగా క్రేజ్ రాలేదు. కాస్త బొద్దుగా మారడం సమస్య అయ్యిందని గుర్తించిన ఆమె స్లిమ్ గా మారి షాక్ ఇచ్చింది. ఐతే అలా మారినా కూడా అమ్మడికి ఛాన్స్ లు రావట్లేదు. షాలిని కంబ్యాక్ ఎప్పుడు ఇస్తుందా అని ఆమెని ఇష్టపడే ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అటు కోలీవుడ్, బాలీవుడ్ లో అమ్మడు చేసిన ప్రయత్నాలు కూడా వర్క్ అవుట్ కాలేదు. ముఖ్యంగా బాలీవుడ్ లో ఎలాంటి సినిమా అయినా, పాత్ర అయినా చేస్తూ వస్తుంది షాలిని కానీ ఎందుకో ఆమెకు అక్కడ లక్ కలిసి రావట్లేదు. టాలీవుడ్ పై స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తుంది షాలిని.ఇక్కడ డైరెక్టర్స్ తో రెగ్యులర్ టచ్ లో ఉంటుందని టాక్. పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు సినిమాలు చేస్తున్న హంగామా తెలిసిందే. అందుకే షాలిని ఇక్కడ మళ్లీ ఫాం లోకి రావాలని, వరుస ఆఫర్లు అందుకోవాలని ట్రై చేస్తుంది. షాలిని పాండే తిరిగి సినిమా అవకాశాలు అందుకుంటే మాత్రం ఆమె ఫ్యాన్స్ కి పండగ అన్నట్టే. పుష్ప లో శ్రీవల్లి ఛాన్స్ కోసమే షాలిని స్లిమ్ గా మారిందన్న టాక్ సోషల్ మీడియాలో నడుస్తుంది. ఆ వార్తల్లో నిజం ఎంతో తెలియదు కానీ పుష్ప శ్రీవల్లి ఛాన్స్ షాలిని అందుకుని ఉంటే సినిమా వల్ల ఆమెకు డబుల్ క్రేజ్ ఏర్పడేది. కానీ శ్రీవల్లిగా రష్మిక కూడా అదరగొట్టేసిన విషయం తెలిసిందే.సినిమాల్లో ఛాన్స్ లు రావడం అనేది చాలా కష్టం. హిట్ ఫాం లో ఉంటే ఏమో కానీ ఫ్లాపులు పడ్డాక తిరిగి అవకాశాలు దక్కించుకోవడం కష్టమే. సినిమాలు చేస్తూ ఫోటో షూట్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది షాలిని. మళ్లీ విజయ్ దేవరకొండ లాంటి హీరో సినిమాల్లో నటిస్తే కానీ షాలిని తిరిగి ఫాం లోకి వచ్చే అవకాశం ఉండదు. ఐతే విజయ్ షాలిని కాంబో సినిమా వచ్చే ఛాన్స్ ఉందా.. అర్జున్ రెడ్డి కాంబినేషన్ రిపీట్ చేస్తే ఆడియన్స్ చూస్తారా అన్నది తెలియాల్సి ఉంది. షాలిని పాండే మాత్రం ఏమాత్రం ఫోకస్ షిఫ్ట్ అవ్వకుండా టాలీవుడ్ లో ఛాన్స్ ల కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com